


## గ్రామంలోనే భూ సమస్యలు పరిష్కారం

12వ పేజీలో..

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 30, ఏప్రిల్ 2025 16 పేజీలు


# ప్రీమియర్ ఎక్స్‌ఫ్లోజివ్ కంపెనీలో.. పేలిన బాంబులు




**భువనగిరి/మోటకొండూర్, ప్రభాతవార్త :** ప్రీమియర్ ఎక్స్‌ఫ్లోజివ్ కంపెనీలో బాంబులు పేలి ఇద్దరు కార్మికుల మృతిచెంది, పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోటకొండూరు మండలం, కాటాపల్లి రెవెన్యూ శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... రాజధానికి సమీపంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో కాటపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ప్రీమియర్ ఎక్స్‌ఫ్లోజివ్ కంపెనీ కొనసాగుతుంది. రోజువారీ కార్యక్రమంలో భాగంగా విధుల్లోకి వెళ్ళిన కార్మికులు పనిచేస్తుండగా ... టాకెట్‌ల తయారీకు ఉపయోగించే పేలుడు పదార్థాలు ఒక్కసారి భారీ శబ్ధంతో పేలడంతో భవన నిర్మాణం పూర్తిగా నేలమట్టం అయ్యింది. ఇందులో మోటకొండూరు మండలం కేంద్రంకు చెందిన చందోజు దేవీచరణ్, అదే మండలంలోని గూనికుంట్ల సందీప్ అనే కార్మికుల శరీర భాగాలు భారీ పేలుడులతో మాంసపు ముద్దలుగా చల్లాచెదురుగా పడిపోయాయి.

2 లో..

### మాంసపు ముద్దలుగా ఎగిరిపడ్డ శరీర భాగాలు

- ఆరుగురికి తీవ్రగాయాలు
- ఇద్దరు మృతి .. మరొకరి పరిస్థితి విషమం
- మెరుగైన వైద్య సేవల కోసం హైద్రాబాద్‌కు తరలింపు
- ఉలిక్కిపడ్డ మోటకొండూరు ప్రజానీకం
- కంపెనీని తొలగించాలని ఆందోళన చేస్తున్న కాటాపల్లి గ్రామస్తులు
- ఉద్రిక్తత వాతావరణం .. రంగంలోకి దిగిన పోలీసులు



# డిగ్రీ పరీక్షల నిర్వహణపై.. సందిగ్ధత

- ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- పరీక్షల నిర్వహణకు సహకరించని కళాశాలల యాజమాన్యాలు
- దోస్త్ నోటిఫికేషన్ కు కలగని మోక్షం
- ఇంటర్‌లో అంతర్గత మార్కుల ప్రతిపాదనను అంగీకరించని విద్యాశాఖ
- ఇంటర్ లో పాత సిలబస్ కొనసాగింపునకు నిర్ణయం

**వాయిదా వేస్తూ వస్తున్న వైనం**

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

విశ్వవిద్యాలయాల పరిధిలో డిగ్రీ పరీక్షల నిర్వహణపై సందిగ్ధత కొనసాగుతుంది. ఈపాటికి పరీక్షలను పూర్తి చేయాల్సి న అధికారులు, కళాశాలల యాజమాన్యాలు జాప్యం చేస్తున్నాయి. పలు కారణాలతో పరీక్షలను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇప్పటికే ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుంది. పలు కారణాలతో విద్యార్థులు




2 లో..

# మే 25లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మే 25 లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలను ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా, బ్యాంకర్లు రాజీవ్ యువ వికాస పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు సమ్మతి ఇవ్వడంలో

# ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక...?

- ఒంటరి, వితంతువు మహిళకు పూర్తి అన్యాయం..
- ఇల్లు మంజూరు చేయాలంటూ ఎంపీడీవోకి ఫిర్యాదు చేసిన నిరుపేద..
- అర్హులను ఎంపిక చేయడంలో రాజకీయ రంగు..
- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యేకు మండల ప్రజల విజ్ఞప్తి

16వ పేజీలో..

మునుగోడు ఏప్రిల్ 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రభుత్వ ఉత్తర్వుల నెంబర్ 07 కు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరుపేదలకు

## ప్రీమియర్ ఎక్స్‌ఫ్లోజివ్ కంపెనీలో పేలిన బాంబులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కాగా వారితో పాటు ఉన్న బర్ల శ్రీకాంత్, మహేందర్, లింగస్వామి, రాజబోయిన శ్రీకాంత్, మహేష్ తదితరులు పేలుడు పదార్థాలతో నేలమట్టం అయిన భవన శిథిలాలతో తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యసేవల కోసం క్షతగాత్రులను హైద్రాబాద్‌కు తరలించారు. పరిస్థితి ఎక్స్ ఫ్లోజివ్ కంపెనీ పరిసరాల ప్రాంతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిత్యం ప్రాణగండంగా మారిన ఎక్స్ ఫ్లోజివ్ కంపెనీని తొలగించాలంటూ కాటాపల్లి సమీప గ్రామాల ప్రజలు కంపెనీ బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. పరిస్థితి చెయ్యి దాటే వాతావరణం కనిపించడంతో సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి చెయ్యి జారి పోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రీమియర్ కంపెనీని గ్రామం నుంచి తొలగించే వరకు ఆందోళన కార్యక్రమాలను విరమించే ప్రసక్తే లేదని, రాత్రి వేళ అయినా స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళన కార్యక్రమాలను యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తూ జీవన పోరాటం సాగించాల్సిన దుస్థితి నెలకొన్నా ఈ కంపెనీని తొలగించాలంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు. హుటాహుటిన సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. మృతుల కుటుంబాలు అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

ఇదిలా ఉండగా బాంబు పేలుడులతో శిథిలాల కింద మాంసపు ముద్దలుగా ఎగిరిపడ్డ మృతుల మృతదేహాల ఆచూకీ లభ్యం కాలేదు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం మృతదేహాలను బయటకు తీసేందుకు శ్రమిస్తున్నారు.



## డిగ్రీ పరీక్షల నిర్వహణపై సందిగ్ధత

**(మొదటి పేజీ తరువాయి..)**

చేరేందుకు ముందుకు రాకపోవడంతో డిగ్రీ కళాశాలు పలు ప్రాంతాల్లో మూతపడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈపాటికే పూర్తి చేయాల్సిన డిగ్రీ పరీక్షలు నిర్వహించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలింది. రాష్ట్రంలోని ఐదు యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ మూడవ సంవత్సరం చివరి సెమిస్టర్ పరీక్షలు నేటికీ ప్రారంభం కాలేదు. నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాయం, పాలమూరు విశ్వవిద్యా లయం, శాతవాహన విశ్వవిద్యాలయాల పరిధిలో పరీక్షల షెడ్యూల్ నేటికీ ప్రకటించలేదు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో కూడా పరీక్షలు నిర్వహణ నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. జాప్యం జరుగుతుండడంతో వివిధ కోలా ప్రవేశ పరీక్షలు రాయడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయ ని వాపోతున్నారు. ప్రభుత్వం వివిధ కోర్సులకు సంబంధించి ప్రవేశ పరీక్షలు నిర్వహించే షెడ్యూల్ విడుదల చేసింది. సదరు పరీక్షలకు డిగ్రీ పూర్తి చేస్తున్న విద్యార్థులు హాజరు కావలసి ఉంది. జూన్ 1న ఎడ్యుకేషన్ సెట్,6న లా సెట్, జూన్ 8, 9న ఐసెట్ నిర్వహిస్తున్నట్లు ఉన్నత విద్యా మండలి షెడ్యూల్ ప్రకటించింది. ఆయా ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి సీట్లు పొందాలంటే బాగా ప్రిపేర్ అవ్వాలి. ఇప్పటివరకు డిగ్రీ పరీక్షల పూర్తి కాకపోతే తమ పరిస్థితి ఏమిటని రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ తృతీయ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు అంటున్నారు. ఏప్రిల్ మాసం పూర్తి అవుతున్నప్పటికీ పరీక్షల నిర్వహణలో నెలకొన్న సందిగ్ధత విద్యార్థులను అయోమయానికి గురిచేస్తుంది. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదు. పరీక్షల నిర్వహణకు జాప్యం జరగడానికి ఇదొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తే తప్ప పరీక్షలు నిర్వహణకు సహకరించమని కళాశాలల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ప్రధానంగా విద్యార్థులు పరీక్షల ఫీజు కళాశాలలకు చెల్లిస్తే యాజమాన్యాలు యూనివర్సిటీలకు చెల్లిస్తాయి. ఫీజులు చెల్లించినప్పటికీ ఆయా కళాశాలలు యూనివర్సిటీలకు చెల్లించటం లేదు. ఈ కారణంతో యూనివర్సిటీ అధికారు పరీక్షలు వాయిదా వేస్తూ వస్తున్నట్లు తెలుస్తుంది. కాకతీయ, నల్లగొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాల పరిధిలో ఇప్పటికి రెండుసార్లు పరీక్షల నిర్వహణ షెడ్యూల్ ప్రకటించి వాయిదా వేశారు. రాష్ట్రంలోని 5 యూనివర్సిటీల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కోట్లలో ఉంది. కొంత మొత్తంలోనైనా చెల్లించాలని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు కోరుతున్నాయి. సమస్యకు మాత్రం పరిష్కారం దొరకటం లేదు. పరీక్షల నిర్వహణలో జాప్యం జరుగుతుండడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత ఏర్పడింది. ఇంటర్మీడియట్ ఫలితాలు ఈనెల 22న విడుదల చేశారు. వెంటనే దోస్త్ షెడ్యూల్ జారీ చేయాల్సి ఉండగా ఉన్నత విద్యా మండలి అధికారులు ఈ విషయమై నేటికీ స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈసారి రెండు విడతల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహించి జూన్ 16 నుంచి తొలి సెమిస్టర్ తరగతులను ప్రారంభించాలని అనుకున్నారు. నేటికీ నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తరగతులు ప్రారంభమవు తాయా అనే సందేహం వ్యక్తం అవుతుంది. ఇది ఇలా ఉండగా ఈసారి దోస్త్ లో బకెట్ విధానాన్ని తొలగించాలని కొద్ది రోజుల క్రితం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగిన వైస్ చాన్సులర్స్ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. కానీ నేటి వరకు దోస్త్ నోటిఫికేషన్ పై ఎలాంటి లిఖితపూర్వక ఉత్తర్వులు ప్రకటించకపోవడంతో నోటిఫికేషన్ పై సందిగ్ధత ఏర్పడింది. ఏం నిర్ణయం తీసుకుంటారు అనేది వేచి చూడాలి. కాగా ఇంటర్మీడియట్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి అంతర్గత మార్కులు ప్రవేశపెట్టాలని ఇంటర్ బోర్డు అధికారులు చేసిన ప్రతిపాదనను విద్యాశాఖ, ప్రభుత్వము అంగీకరించలేదు. ఆర్ట్స్ గ్రూపు సబ్జెక్టులతోపాటు భాషా సబ్జెక్టుల్లో అంతర్గత మార్కులు ప్రవేశపెట్టాలని వంద మార్కుల్లో ప్రాజెక్టులు, అసైన్మెంట్ లో భాగంగా 20 ఇంటర్నల్ మార్కులు కేటాయించాలని 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రతిపాదించింది. కానీ విద్యాశాఖ మాత్రం అంగీకారం తెలపలేదు. దీంతో వచ్చే విద్యా సంవత్సరం కూడా ఇంటర్మీడియట్లో పాత పరీక్షల విధానాన్ని కొనసాగించనున్నారు. పదవ తరగతి లోనే వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంతర్గత మార్కుల విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇంటర్మీడియట్ లో అంతర్గత మార్కుల విధానాన్ని అమలు చేయడం కష్టమేనని ముందుగానే అధ్యాపకులు ఊహించారు. అదేవిధంగా సైన్స్ సిలబస్ ఇతర గ్రూపుల్లో మార్పులపై ప్రతిపాదనలను బోర్డు అధికారులు విద్యాశాఖ ఆమోదానికి పంపగా అంగీకరించలేదు. వచ్చే విద్యా సంవత్సరం కూడా పాత సిలబస్ అమలు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీంతో వచ్చే విద్యా సంవత్సరం కూడా పాత సిలబసే అమలు కానుంది. వేసవి సెలవులు అనంతరం విద్యాసంవత్సరము జూన్ 1న ప్రారంభమవుతుంది. సిలబస్ మార్పుకు విద్యాశాఖ అంగీకారం తెలపకపోవడం పట్ల సిలబస్ డివిజన్ కమిటీ సభ్యులు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మే 25 లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలను ఇవ్వాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయవద్దని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా అమలు చేస్తున్న పథకాలలో రాజీవ్ యువ వికాస పథకం ఒకటని, అందువల్ల మండల స్థాయి కమిటీలు గుర్తించిన, అర్హులైన వారికి మే 25 నాటికి సమ్మతి పత్రాలు ఇవ్వాలని చెప్పారు.

అంతేకాక లబ్ధిదారులందరికీ బ్యాంకులలో జీరో అకౌంట్ ప్రారంభించాలని తెలిపారు.

లబ్ధిదారులకు మంజూరు చేసే సబ్సిడీ మొత్తం ఈ జీరో అకౌంట్లలో జమ అవుతుందన్నారు. ఎల్ డి ఎం శ్రమిక్, ఇంచార్జ్ ఈ డి ఎస్ సి కార్పొరేషన్ మాన్య నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## పేలుళ్ల దాటికి చిద్రమవుతున్న శరీరాలు

### మాంసం ముద్ద అవుతున్న కార్మికులు

### రోడ్డున పడుతున్న కుటుంబాలు

### భద్రత ప్రమాణాలకు తిలోదకాలు

### పట్టించుకోని తనిఖీల అధికారులు

### వరుస పేలుళ్లతో ఉలిక్కిపడుతున్న యాదాద్రి జిల్లా వాసులు

### చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న కార్మిక సంఘాలు

భువనగిరి, ప్రభాతవార్త:




యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు ఎక్స్ ప్లోజివ్ కంపెనీల్లో, రసాయనిక పరిశ్రమల్లో డిటోనేటర్లు ,రియాక్టర్లు మంద పాతరల్లా పేలుతూన్నాయి. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలను పాటించ చాల్సిన యాజ మాన్యాల నిర లక్ష్యం ,అధికారుల ఉదాసీనత వెరసి కంపెనీలోని కార్మికులు పేలుళ్లదాటికి మాంసం ముద్దల అవుతున్నారు .జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాల నుంచి పొట్టకూటికోసం వస్తున్న కార్మికులు చాలామంది ప్రాణాలతో ఇంటికి వెళ్తామన్న నమ్మకం లేక ఆందోళన పడే పరిస్థితులు యాదాద్రి జిల్లాలో నెలకొన్నాయి. రసాయన పరిశ్రమల్లో రియాక్టర్లు, ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో డిటోనేటర్లు పేలిన ఘటనల్లో ఆయా కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులు బలవుతున్నారు. పేలుళ్ల దాటికి కొంతమంది మృత్యువాత పడుతుంటే మరి కొంతమంది కార్మికులు శాశ్వత అంగవైకల్యంగా మారుతున్న సంఘటనలు యాదాద్రి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి,ఆలేరు, యాదగిరిగుట్ట మోట కొండూరు, బీబీనగర్ మండలాల్లో తరచు చోటు చేసుకుంటూనే ఉన్నాయి .పరిశ్రమల లోపల జరిగే ఈ ప్రమాద సంఘటలను బయటకు పొక్కకుండా దాచేస్తూ బాధిత కుటుంబాలను తో సెటిల్మెంట్లు కుదుర్చుకుంటున్నట్లు తెలుస్తుంది. భద్రత ప్రమాణాలను పాటించకపోవడం కారణంగానే పేలుళ్ల ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కార్మిక సంఘాలు, భద్రత నిపుణులు హెచ్చరిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు .ఫలితంగా భద్రత మనందరి బాధ్యత అనే నినాదం ప్రచారానికే పరిమితమవుతుందే తప్ప కార్మికుల శ్రేయస్సు మాత్రం కోరడం లేదు ..తరచూ తనిఖీలు నిర్వహించి భద్రత ప్రమాణాలను పాటించని కంపెనీలకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు సైతం చుట్టపుచూపుగావ్యవహరిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.. యాదగిరిగుట్ట మండలంలో జనవరి 4న,2025న ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో జరిగిన పేలుళ్లతో జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామానికి చెందిన మార్క కనకయ్య (54 )అనే కార్మికుడు నిండు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన మరువక ముందే మంగళవారం ఇదే జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలోని ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో జరిగిన బాంబు పేలుళ్లతో ముగ్గురు కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలిశాయి. ఒకవైపు నిండు ప్రాణాలు గాలిలో కలుస్తూ అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోతుండడంతో తరచూ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని కార్మిక సంఘాల నేతలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా కంపెనీల్లో భద్రత ప్రమాణాలు లోపిస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచకుండా సంబంధిత అధికారులు ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచి చూడాల్సిందే.

# మద్యం బెల్ట్ దుకాణాలు మూసివేయాలని మహిళల ధర్నా!!

**మే 5వ తేదీలోగా మూసివేయాల్సిందేనని మహిళల హెచ్చరి!!**

గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా



**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** తమ గ్రామంలో నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ దుకాణాలను మే 5వ తేదీ లోగా స్వచ్ఛందంగా మూసివేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. లేదంటే పోలీసు శాఖ సహకారం తో తామే మద్యం బెల్ట్ దుకాణాలపై దాడులు చేసి మద్యాన్ని ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. బెల్ట్ దుకాణాల కారణంగా తమ గ్రామం లోని పురుషులు మద్యానికి బానిసలుగా మారి అనారోగ్యానికి గురవుతున్నారని, అంతేకాక తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో ఆగ్రామంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో బెల్ట్ దుకాణాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేశారు. ఈసందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 13 వరకు బెల్ట్ దుకాణాలున్నాయని, ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయిస్తుండటంతో పురుషులు నిత్యం మద్యం బెల్ట్ దుకాణాల్లోనే ఉంటున్నారని వాపోయారు. మద్యం తాగేందుకు డబ్బులు లేకుంటే ఇంట్లో బియ్యంతో పాటు ఇతర వస్తువులను అమ్ముకుంటున్నారని దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దలు మద్యం మత్తులో ఉంటే, యువకులు గంజాయికి అలవాటు పడి తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని మహిళలు ఆవేదన చెందారు. తమ కుటుంబాలు ఆరోగ్యంగా, ఆర్థికంగా నష్టపోవడానికి కారణమైన బెల్టుషాపుల తొలగింపునకు, గంజాయిని రహిత గ్రామంగా చేసేందుకు ప్రజాప్రతినిధులు, పోలీస్, ఎక్సైజ్ శాఖ, అధికారులు, నాయకులు సహకరించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో విష ప్రయోగం చేపలు మృత్యువాత

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 29:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చినకుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విషం కలపడంతో చెరువులో ఉన్న చేపలు మంగళ వారం మృత్యువాత పడ్డాయి. గతేడాది ఈ చెరువును మత్స్యకార సంఘం లీజుకు తీసుకొని చేపల పెంపకం చేపట్టింది. గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు విషం కలపడంతో చెరువులో ఉన్న ఐదు క్వింటాళ్ల చేపలు మృతి చెందినట్లు చైర్మన్ నాశనబోయిన వెంకటయ్య, ఉపసర్పంచ్ మేకల లింగయ్య తెలిపారు. తమకు ప్రభుత్వం నుంచి సహకారం అందించి ఆదుకోవాలని మత్స్యకార సంఘం నాయకులు కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం**



**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 29** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు దేవి రెడ్డి ఆదేశాను సారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం పంపిణీ చేసిన నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంక తి సత్యం మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు వరం లాంటిదని అన్నారు. వ్యవసాయ మార్కెట్లో ముప్పారం గ్రామానికి చెందిన గోశెట్టి జ్యోతి జూ/0కోటయ్య కు 40000/ చెక్కు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ సభ్యులు ముంగి శివమారయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లంపల్లి కృష్ణ, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మీసయ్య, కంచి రవి, కోట్ల సైదయ్య, పగిళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్ పై అవగాహన కలిగి ఉండాలి

**న్యూరో సర్జన్ కె.ఎస్ కిరణ్**

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** గతంలో బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన వాళ్ళు జీవితం అయిపోయింది అని చాలా బాధ పడేవారని, బ్రెయిన్ ట్యూమర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కే. ఎస్. కిరణ్ న్యూరో సర్జన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంకల్ప కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ కె.ఎస్ కిరణ్ బ్రెయిన్ ట్యూమర్ పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామానికి చెందిన శెట్టి ఐలమ్మ(65) కు తలలో పెద్ద గడ్డతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ.మార్చి తొమ్మిది న చేతులు,కాళ్ళు అచేతనంగా స్పందించ కుండా అయిపోయి మూత్రనాల సమస్యలు, తీవ్ర ఇబ్బందులతో సికింద్రాబాద్ లోని యశోద హాస్పటల్ కు వచ్చిందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను ఎమ్మారై బ్రెయిన్ చేయగా ఎడమ ఫ్రంటల్ ప్రాంతంలో అసాధారణంగా 6.4*4.6 సెంటీమీటర్ పరిమాణంలో ఒక పెద్ద యాక్సియల్ మాస్ ఉందని వైద్య పరీక్షలు నిర్వహించి స్పెక్ట్రోస్కోపీలో ఫలితాలు మెనిజియోమాను సూచించామని అన్నారు. యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది.మేము వెంటనే అది ఎడమ చేసి ఫ్రంటల్ మెనింజియోమాగా గుర్తించి ఎస్ ఓ సీ మొత్తం తొలగించాలి అని నిర్ణయించామని దీనితో పాటు ఎడమ ఫ్రంటూ టెంపోరల్ క్రానియోటమి చేసి పేషంటును మూడు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. ఆమెకు 11వ తారీఖు హాస్పిటల్ నుండి డిశ్చార్జి ముందు సిటీ స్కాన్ చేయగా ఆమెకు సర్జరీ చేసిన భాగము పూర్తిగా సాధారణంగా ఉంది అని నిర్ధారణ చేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటాద్రి, జనరల్ మేనేజర్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు మృతి

*నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 29*



మండలంలో ఔరవాణి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ సభ్యుడు సింగం యాదయ్య(68) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహంపై పార్టీ మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదయ్య మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి పార్టీ సభ్యునిగా కొన సాగుతూ అనేక ఉద్యమాలలో పాల్గొని పార్టీ కష్టకాలంలో కూడా ఎన్ని ఇబ్బందు లకు గురైన శాఖను గట్టిగా నిలబెట్టారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కల్లూరి కంఠమహేశ్వరం, నిరుదు కృష్ణారెడ్డి,ఎడ్ల యాదగిరిరెడ్డి, కల్లూరి బాలరాజ్, శ్రీను, శాఖ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి ఆర్టి యు జిల్లా ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్

*ఏప్రిల్ 29 ప్రభాతవార్త: తిప్పర్తి*



పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షునిగా బైరం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్ని కైనారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ ను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ఉపాధ్యా య ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఉత్తర్వులు అందజేసినట్లు తిప్పర్తి మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు. శ్రీనివాస్ క్రమ శిక్షణ గల పిఆర్టియు కార్యకర్త అని, అతని ఆధ్వర్యంలో సంఘం మరింత బలోపేతం అవు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ తిప్పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు గా పని చేస్తున్నారు. శ్రీనివాస్ నియామకం పట్ల జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి జానా రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిట్టిప్రోలు సదానందం, తిప్పర్తి మండల విద్యాధికారి నరసింహా నాయక్, ఉపాధ్యా యులు రవి, తిరుమలరెడ్డి, గోపాల్, శేషయ్య, హేమీమా,జ్యోతి తదితరులు హర్షం వ్యక్తం చేశారు

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

*:భువనగిరి రూరల్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దీప్తి హోటల్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని నాయకులు కార్యకర్తలకు అండగా ఉండాలని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలు గెలిచే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, ఇంచార్జ్ లు దనువంత్రి, డాక్టర్ అనిల్, జిల్లా గ్రంథాలయం చైర్మెన్ అవిస్ చిస్తి , మార్కెట్ కమిటీ చైర్మెన్లు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ యంపిపిలు, జడ్పిటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని 3 పాడి గేదలు మృతి .

..... రెండు లక్షల నష్టం

**నేరేడుచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త.** నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ సమీపంలోని వివిఆర్ స్కూల్ ఎదుట మంగళవారం రాత్రి బస్సు ఢీకొనడంతో మూడు పాడి గేదలు మృతి చెందాయి, ఎస్ ఐ రవీందర్ వివరాల ప్రకారం కొత్తగూడెం నుండి బెంగళూరు వెళ్తున్న శ్రీ తులసి ట్రావెల్స్ చెందిన బస్సు ఢీకొనడంతో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్య గూడెం గ్రామానికి చెందిన మన్నెం వెంకన్న పాడి గేదలు అక్కడికక్కడే మృతి చెందగా సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మామిడి యాదగిరి, గంగారపు పరుశ రాములు అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందారు. మృతుల కుటుంబా లను కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆధ్వర్యంలో పరామర్శించి వారి కుటుంబానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఇరువురికి రూ.5000 వేల రూపాయల చొప్పున పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య , ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరెళ్ల అనిల్, నాయకులు ఉగ్గె నరేష్, కోరే మల్లేష్, ఎండి జహంగీర్, అశోక్, కిరణ్, సుభాష్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గేదె ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**నేరేడుచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం రామగిరి వద్దంగళవారం రాత్రి గేద ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది, ఎస్ఐ రవీందర్ వివరాల ప్రకారం దామరచర్ల సమీపంలోని యాదాద్రి పవర్ ప్లాంట్ లో డి ఇ గా పనిచేస్తున్న ధరావత్ రమేష్ 46 తన స్వంత పట్టణమైన ఖమ్మం నుండి దామరచర్లకు మోటార్ సైకిల్ పై వస్తుండగా రామగిరి వద్ద గేదలు ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో అపోలో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

# కృషి ఫలితంగానే అవార్డులు

**నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

వ్యవసాయ రంగంలో రైతుల సంక్షేమం దృశ్య విలువైన సేవలను సూచనలు సలహాలు అందించి రైతులు అభివృద్ధికి తోడ్పడడంతో పాటు ప్రకృతి వ్యవసాయం గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిన ఫలితంగానే అవార్డులు లభించాయని నడిగూడెం తాసిల్దార్ పి. సరిత అన్నారు. సామాజిక వ్యవసాయ కార్యకర్త, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత మొలుగూరి గోపయ్యకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆమె మాట్లాడారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి తోడ్పడడంతోపాటు రైతుల సంక్షేమానికి పాటుపడినందున గోపి పలు అవార్డులను సాధించగలిగారని అన్నారు. స్వచ్ఛందంగా రైతులకు సేవలను అందించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో రైతులను చైతన్య పరుస్తూ వారి గృహాలకు వెళ్లి ప్రకృతి వ్యవసాయం సాగుపై కలిగే ప్రయోజనాలను వివరించడము ఆయన సేవా కార్యక్రమాలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులను సాధించాలని ఆకాంక్షి ంచారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్య మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా జీవనాన్ని కొనసాగిస్తున్న రైతుల మేలు కోరి వారికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ సాగులో తీసుకోవలసిన మెలకువలను వివరించడము హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం అవసరం అన్నారు. అవార్డులు సాధించటం అందరికీ ఆయన ఆదర్శనీయమన్నారు. సన్మాన గ్రహీత మొలుగూరి గోపి మాట్లాడుతూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తానని ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. ఇందుకు తనకు సహకరిస్తున్న అధికారులకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అగ్రికల్చర్



బీఎస్సీ చదువుకున్న నేపథ్యంలో వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలులో భాగంగా తన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన సూచనలు సలహాలను తీసుకుంటున్నారని వారి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. పలు అవార్డులతో పాటు డాక్టరేట్ స్వీకరించటం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సన్మానించటము తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉపేందర్ రావు, ఎస్సై అజయ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ లావణ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపిని ఘనంగా సన్మానించారు.




## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు నిరక్ష్యం చేస్తున్నారని కార్మిక చట్టాలు సక్రమంగా అమలు చేయడం లేదని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. స్థానికంగా మంగళవారం జరిగిన హమాలి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అమల్లో లోపాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేసేంతవరకు ఉద్యమించాలన్నారు. మే డే వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మికులు ఐక్యత తో వేడుకల్లో పాల్గొని జండాలని ఎగరవేసి సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీలు జానీ, శ్యామ్, లక్ష్మయ్య, శ్రీను, దుర్గయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు రాక వెతలు

**నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు మాసాలుగా వేతనాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నిత్యం ఉపాధి సిబ్బంది క్షేత్ర పర్యటన నిర్వహిస్తూ పనులను పర్యవేక్షి స్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు పంట కాలువల తవ్వకము పశువుల శాలల నిర్మాణము తదితరపనులు వేగవంతంగా గ్రామాల్లోసాగుతు న్నాయి. వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి జీవనం భారంగా పరిణమించిన తరుణంలో నెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వెంటనే బకాయి పడ్డ వేతనాలను విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్స్ కోరుతున్నారు.

## అటెండర్లు లేక అవస్థలు

**నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్లు లేక కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఒక వాచ్మెన్, ముగ్గురు అటెండర్లకు గాను కేవలం ఒక అటెండర్ మాత్రమే ఉన్నారు. మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బదిలీపై వెళ్లడంతో కాళీ పోస్టుల్లో ఎవరిని భర్తీ చేయలేదు. దీంతో కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ కార్యాలయానికి నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ పనులపై ప్రజలు వచ్చి వెళ్తుంటారు. ఒకే అటెండర్ నలుగురు చేయాల్సిన పని చేయడము ఇబ్బందిగా మారింది. పలు సందర్భాల్లో వచ్చిన వారికి కుర్చీలు వేసే నాధుడే కరువయ్యారు. వేసవి కాలం కావడంతో ఎంతోమంది దాహార్తితో ఉంటారు. కార్యాలయానికి వస్తే మంచినీరు ఇచ్చేందుకు సరిపడా అటెండర్లు అందుబాటులో లేకపోవడంతో ఉన్న ఒక్క అటెండర్ అన్ని పనులు చూసుకోవాలంటే పని భారం అవుతుంది. మండల పరిషత్ అధికారులు ఖాళీ పోస్టుల విషయమై ఉన్నతాధికారులకు విన్నవించారు. అయినప్పటికీ భర్తీ చేయలేదు. ఉన్న అటెండర్ కి ఒకేసారి నాలుగైదు పనులు చెప్తే ఎటు వెళ్లాలో అర్థం కాకుండా ఉంది. వెంటనే అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు



**కోదాడ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి అన్నారు. స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మాతంగి ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభను ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ మాతంగి ప్రభాకర్ రావు తన వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు. తను పనిచేసిన పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి ఎనలేని కృషిచేసి బలోపేతం చేశారని సమాజానికి వీరి చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు బొడ్డు హుస్సేన్, పాల్వాయి వెంకటయ్య, మాండన్ రేణుక, నామ నాగయ్య, జిల్లా బాధ్యులు అమరబోయిన వెంకటరత్నం, అయోధ్య, ఉపేందర్, రవీందర్, రామకృష్ణ, రాములు, పోచన్న, ప్రసాదు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**అనంతగిరి ఏప్రిల్ 29 ప్రభాత వార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అందే సతీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనీ ఇందిరా క్రాంతి పథకం ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల అధికారి అందే సతీష్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడానికి దాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు మండల వ్యాప్తంగా పిఎసిఎస్ ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని సన్న రకం దొడ్డు రకం వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్న రకానికి 500 బోనస్ కల్పిస్తుందని తెలిపారు రైతులు తేమశాతం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సెంటర్ వద్దకు తీసుకురావాలని తెలిపారు ఏ వన్ గ్రేడ్ కు మద్దతు ధర క్వింటాకు 2320 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి మ్మ, వి బి కే ఈదుల రాధా, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సుజాత, కరుణ, లక్ష్మి మ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.



## రూ. 5 వేలు ఆర్థిక సహాయం

**నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన శివరాత్రి లక్ష్మయ్య మృతి చెందగా మంగళవారం కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అనంతుల ఉపేందర్, మేకల కృష్ణమూర్తి, కొత్త ఉపేందర్, రాయుడు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి పేషెంట్లకు కిట్ల పంపిణీ

**అనంతగిరి ఏప్రిల్ 29 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు వాడేవారికి ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వేగంగా కోలుకుం టారని, పూర్తి కాలం మందులు వాడి, ఫాలో పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు. మంగళవారం 18 మంది టీబీ పేషెంట్స్ కి పోషకాహారం పంపిణీ చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, సూపర్వైజర్ వెంకట నర్సమ్మ, టి.బి నోడల్ పర్సన్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఫార్మసిస్టు శైలజ, ఏఎన్ఎంలు మంజుల, విజయ కుమారి, రాధ,

## ముగిసిన బాల విజ్ఞానమేళా సమ్మర్ క్యాంపు

**మునగాల ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

వేసవిలో విద్యార్థుల విజ్ఞాన వినోదాల కొరకు బాలమేళా సమ్మర్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు. గత వారం రోజులుగా మాధవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సృజనాత్మక ప్రయోగాలు తదితర అంశాలతో కూడిన ప్రదర్శనను విద్యార్థులను అభినందించారు. వేసవిలో బయట తిరిగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోకుండా, ఇక్కడ నేర్చుకున్న అంశాలను ప్రతిరోజు ఇంటి వద్ద ప్రాక్టీస్ చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు షేక్ జాఫర్, పీ.వీ. దుర్గాప్రసాద్, క్రాంతి కుమార్ లు నిర్వహించిన ఫన్ షో, చిట్టి ప్రయోగాలు, తమాషా యాక్టివిటీ షో విద్యార్థులను విక్షి శేషంగా



ఆకట్టుకుంది. గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రు లు జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులను అభినందించారు, ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు మురళి కృష్ణ, రేణుక, అగస్త్య ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్స్ వీరేష్, వెంకటేశ్వర్లు, స్వరూప, గురవయ్య విద్యార్థులు తల్లిదండ్రులు

# భీఆర్ఎస్ రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అసహనంలో ఉన్న రేవంత్ రెడ్డి

*రామన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



భీ.ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయిందని, ఇది చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆసహనంతో ఉన్నాడని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా భీ.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ పై ప్రజల అభిమానాన్ని ఆపలేకపోయారు అని, ఊహించిన దానికన్నా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. లక్షలాదిగా వచ్చిన జనాలు చూసి నివ్వర పోయిన రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు సిగ్గు లేకుండా విష ప్రచారం చేస్తున్నారని, అరాచక కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు గులాబీ సైనికులు తిరగబడే రోజు దగ్గర్లో ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన టీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రజదోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయని, కెసిఆర్ వచ్చి నిలదీస్తాడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వనుకు పుట్టిందని, అందుకే అడుగడుగునా ప్రభుత్వంపోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించిందని తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు పరిస్థితులు మళ్లీ వచ్చాయని, ప్రజా సమస్యలపై సమీక్షలు నిర్వహించకుండా చేతులు దులుపుకుంటున్నారని, ఇలాగే పాలను కొనసాగిస్తామంటే మాత్రం బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి నీలా దయాకర్, మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేష్, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, ఎస్.కె చాంద్, ఎండి ఆమెర్, బత్తుల వెంకటేశం, జాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేత

*బీబీనగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*



మండలంలోని జైనపల్లి గ్రామంలో గల కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మే 1 తేదీ నుండి 4వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మందుగుల చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు గౌడ్, గొట్టేముక్కల గోపాల చారి ఉన్నారు.

# ఘనంగా బెల్లి లలిత జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*



తెలంగాణ గాన కోకిల,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలిత జయంతి వేడుకలను శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గేసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలిత అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫ్లోరైడ్ సమస్య,వ్యభిచార నిర్మూలనకై,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు కిరాతకంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలిత విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని,పాఠ్య పుస్తకాలలో ఆమె జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్, ర్యాకాల రమేష్, పార్వతి దశరథ, రంజిత్, మధుకర్, పుట్ట శివ,భాగ్యరాజు, బాత్క అశోక్,అవుశెట్టి వంశి,శ్రీ కృష్ణ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# భూ భారతి చట్టం రైతులకు చుట్టంలా ఉంటుంది

*రామన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

భూభారతి చట్టం రైతులకు చుట్టంలో ఉంటుందని దీనితో సమయం వృధా కాకుండా ఆర్థిక భారం తగ్గుతుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డిలతో కలిసి పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ఒక అద్భుతమైన అస్త్రం అవుతుందని, భూ సమస్య ఉన్న ప్రతి రైతు వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి సదస్సులు నిర్వహించి తమ తమ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ధరణి లో ఉన్న లోపాలను వెలికి తీసి ధరణి వల్ల పరిష్కారం కాని భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తారని, దరఖాస్తు చేసుకున్న సాదా బైనామకు మోక్షం కలుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో తప్పుగా నమోదైన వివరాలను సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి (ఆర్ .ఓ ఆర్) చట్టం రూపొందించిందని, అలాగే నిర్ణీత కాలవ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్, మూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాసు పుస్తకాలలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు సూచనలను, సలహాలను సవరణ మార్పులు చేపడుతుందని, ఏ రైతు కూడా భూమిని ఆధారపడి జీవిస్తున్న తమదైన భూమిని కోల్పోరాదని ప్రభుత్వం రైతన్నకు పెద్దపీట వేసి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేసినట్లు వారు స్పష్టం చేశారు. భోగి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులు కల్పిస్తూ, కష్టాల కడగండ్లను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూభారతిని తీసుకొచ్చిందని ఇకపై ఎలాంటి భూ సమస్యలు ఉండవని, ప్రభుత్వం రైతులకు ఉచితంగా న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచల అప్పీలు వ్యవస్థ భూభారతి చట్టంలో పొందుపరిచినట్లు తెలిపారు. . ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయుట మ్యాప్లతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని, భూభద్రత కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన 32 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను, అలాగే 87 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, గంగుల వెంకటరాజు రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎండీ రెహాన్, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సి రెడ్డి, ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్, గోదాసు శిరీష పృథ్వీరాజ్, పున్న జగన్మోహన్, కూనూరు సాయికుమార్ గౌడ్ పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

*బీబీనగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, చేపడుతున్న పనితీరు, నాణ్యతను మంగళవారం ప్రత్యేక అధికారి కే సుభాషిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ భగత్ లు పరిశీలించారు. అనంతరం రహీం ఖాన్ గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన టీం లో పాల్గొన్నారు. అంతకుముందు రుద్రవెల్లి రాఘవపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం ఏ. శ్రీనివాస్ తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

*బీబీనగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



:బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సిడిపిఓ ఎస్. శైలజ పేర్కొన్నారు. మండలంలోని జైన పెల్లి గ్రామంలో కొండమడుగు సెక్టార్ లెవెల్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలతో పలు అనర్థాలు జరుగుతాయని అన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహాల జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రమ, సూపర్వైజర్ కే. లలిత అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

*బీబీనగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*

సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే. శోభారాణి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల ఆఫ్ లైన్ ఆన్ లైన్ వ్యత్యాసం స్వీకరణ కార్యాలయ సిబ్బంది పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనేక అంశాలపై సూచనలు తెలియజేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. శ్రీనివాస్ రెడ్డి, సూపరిడెంట్ ఏ. హరి శివ కుమార్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



# తహశిల్దార్ కార్యాలయం వద్ద రైతుల ఆందోళన

## పెట్రోల్ డబ్బాలతో నిరసన

*నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 29*





తహశిల్దార్ కార్యాలయం వద్ద పెట్రోల్ బాటిళ్ళతో నిరసనలు తెలుపుతూ టెన్షన్ వాతావరణం సృష్టించారు నార్కట్‌పల్లి మండలానికి చెందిన గోపలాయిపల్లి గ్రామ రైతులు.గోపలాయిపల్లి పరిధిలోని తమ సర్వే నెం.550లో 2 ఎకరాల భూమిని సెనా బయోటెక్ కంపెనీ ఆక్రమణలకు గురిచేసిందని, సంస్థకు అధికారులు మద్దతు తెలుపుతుండడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసనలు తెలపడంతో తహశిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. వివరాలలోకి వెళితే రైతులు తమ భూమి ఆక్రమణకు గురైందని ధర్నా నిర్వహించారు. సర్వే.నెం550లో భూమి ఆక్రమణకు గురైందని బయొటెక్ కంపెని ఆక్రమించుకుని అక్రమ కట్టడాలను నిర్మిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ త్రిపాఠికి ఫిర్యాదు చేయడంతో స్పందించి ఆక్రమిత కంపెనీ నుండి భూమిని విడిపించి రైతులకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఫలితం లభించడం లేదని ఆందోళణ చేశారు.ధర్నా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని రైతులకు నచ్చచెప్పారు. ధర్నా అనంతరం తహశిల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిస్థితిని సమక్షించి తగిన చర్యలు చేపడతామని అన్నారు.

**మాకు ప్రభుత్వం ఇచ్చిన భూములను ఆక్రమించుకున్నారు...రైతులు**

1972లో తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో అప్పటినుండి కబ్జాలో ఉన్న మాకు అధికారులు పాసుబుక్కులో భూమిని చూపించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు రామిడి గోపాల్ సర్వే.నెం. 550లో తనకు మొత్తం 0.30 గుంట భూమి ఉండగా కేవలం 0.15 గుంటలు మాత్రమే సర్వే నిర్వహించి హద్దులు చూపించి అంతవరకే పాస్‌బుక్కులో నమోదు చేశారని, సర్వేనెంబర్ 550అ 2018 ధరణి పాస్ బుక్ ద్వారా పట్టాదారు పాస్ బుక్ ఇచ్చిరు. కానీ 550/2 ఆర్ఓఆర్ 1 బి ప్రకారంగా నాకు ఇంకా 550/2 లొ పాసుబుక్కులో ఎంట్రీ కానందున మళ్లీ మీ సేవలో మిస్సింగ్ కింద అప్లికేషన్ చేసుకొని ఉన్నాను కానీ, ఎన్ని మార్లు అప్లికేషన్ చేసినను తన యొక్క భూమి సేనా కంపెనీ వాళ్లు మరియు ఆంపిల్ కంపెనీ వాళ్ళు ప్రహరి గోడ నిర్మించుండగా ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. గత ఆరు నెలల నుండి ఇప్పుడు ఉన్న కలెక్టర్ ఇలా త్రిపాటి గారికి గ్రీవెన్స్ లో అప్లికేషన్ చేయగా సర్వే అధికారులను ఎమ్మార్వో గారికి ఆదేశాలు జారీ చేయగా అట్టి భూమిని ప్రభుత్వ భూమినా? లేదా పట్టా భూమినా? నిర్ధారణ చేయమని ఆదేశాలు ఇచ్చినారు. ఆదేశాల అనుసారంగా అట్టి భూమిని జిల్లా సర్వేయరు ఆదేశం ప్రకారంగా ఆర్‌డిఓ, ఆఫీసు నుండి డిఐ నార్కెట్పల్లి మండల సర్వేయ ర్,ఎంఆర్ఓ, డిప్యూటీ ఎంఆర్ఓ, ఆర్ఐల పర్యవేక్షణలో సర్వే నిర్వహించగా, అట్టి భూమి ప్రభుత్వ భూమి 550 సర్వే నెంబర్ గా నిర్ధారణంగా అయినది. ఇట్టి విషయం కలెక్టర్ గారికి అధికారులు తెలియపరచగా 16/4/2025 రోజున కలెక్టర్ గారు ఇండస్ట్రియల్ జిఎం, మరియు ఇండస్ట్రియల్ ఏడి, నార్కట్పల్లి ఎంఆర్ఓ గారికి అట్టి భూమిలో కబ్జా అయి ఉన్న శినా బయోటెక్ కంపెనీ యాంపిల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలను డిస్మాండిల్ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసినారు.ఇట్టి విషయంలో ఎమ్మార్వో గారికీ మరియు ఇండస్ట్రియల్ జిఎం గారికి అంపిల్ లైఫ్ సెన్సెస్ ,శినా బయోటెక్ అనే కంపెనీలను షట్ డౌన్ చేయవలసిందిగా నల్లగొండ డిస్టిక్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.అటు కంపెనీల కూ నోటీసులు జారీ చేశారు.ఈ క్రమంలో తాను కబ్జాలో ఉన్న భూమికి మిస్సింగ్ కింద అప్లికేషన్ చేసిన దానిని15 గుంటల భూమి 550 /2 పట్టాదారు పాసుబుక్కులు ఎంట్రీ చేయమని అడగగా ఇట్టి భూమి ప్రభుత్వ భూమి అని ఇది మా ఆధీనంలో ఉన్నది అని చెప్పి నేను కబ్జా ఉన్న భూమి సర్వే నెంబర్ 550అ నా యొక్క భూమిలో నోటీసు బోర్డు ఏర్పాటు చేసినారు... ఇట్టి విషయంపై మేము కుటుంబ సమేతంగా మరియు నా పక్క రైతుల సమక్షంలో మరియు గ్రామస్తుల సమక్షంలో,ఎమ్మార్వో ఆఫీసులొ ఎమ్మార్వో గారిని విచారణ చేయగా ఈ భూమి నీది కాదు నీకున్న భూమి ఎక్కడుందో మాకు తెలవదు అని జవాబు చెప్పగా ఇట్టి భూమిపై మేము తాత ముత్తాతల నుండి కబ్జా గలిగి ఉన్నామని మేము లేని సమయంలో భూ కబ్జాదారులు ఇట్టి భూమిని ప్రైవేటు కంపెనీ వారికి అన్యాక్రాంతంగా తప్పుడు రిజిస్టర్ చేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ మా భూమిపై కబ్జా చేససిన వారిపై చట్టపరంగా చర్య తీసుకునే అంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరిస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేశారు.మా భూమి 55/2 ని మాకు పట్టాదారు పాసుబుక్కులో ఎక్కించేంత వరకు పోరాటం చేస్తామని అవసరమైతే ఆత్మహత్య చేసుకుం టామని ఎమ్మార్వో,ఆర్ఐలను హెచ్చరించారు.ఇట్టి విషయం నార్కెట్పల్లి పోలిస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఎమ్మార్వో ఆఫీస్‌కు రాగా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ద్వారా మా పట్టా పాస్ బుక్ లో ఎక్కించమని మేము ఎస్ఐ సమక్షంలో నిలదీయగా వారు ఎవరి కబ్జాలో ఉన్న వారికి గొడవలు కాకుండా పట్టాలు ఇవ్వావలసిందిగా సూచించారు. ఇట్టి విషయంపై గతంలో స్థానిక నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాకు భూ సమస్య గురించి ఫోన్ చేసి చెప్పినారు మరియు జిల్లా కలెక్టర్ గారు లాండ్ పొజిషను ఇచ్చుటకు అంగీకరించినారు కానీ ఇప్పుడు ఈ భూమి లేదు అని చెప్పడం జరుగుతుంది. దీనికి సంబంధించి గోపలాయపల్లి గ్రామ ప్రజల సమక్షంలో మరియు ఈ భూమికి ఇరువైపులా ఉన్న రైతుల ను విచారణ జరిపి తగు నిర్ణయం తీసుకోని మాకు తగు న్యాయం చేయగలరని విన్నవించారు, లేనిపక్షంలో మళ్లీ పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలియపరిచడం జరిగింది. ఇట్టి ధర్నాలో రామిడి గోపాల్ రెడ్డి, కుటుంబ సభ్యు లు, గోపులాయిపల్లి గ్రామస్తులు అల్లె పరమేష్, కొప్పు గోపాల్, పక్క రైతులు, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కొమరెల్లి కృష్ణారెడ్డి,కొమరవెల్లి చలమారెడ్డి, జనార్దన్ రెడ్డి, కట్ట.లక్ష్మి , కట్ట జ్యోతి,కొమురెల్లి రామచంద్రారెడ్డి, కల్లపెల్లి వెంకటయ్య,కళ్లపెల్లి.గోపాల్ పాల్గొన్నారు.

**ఎమ్మార్వో వివరణ:**

తమ అధికారులు ఇచ్చిన నివేదికల మేరకు ప్రభుత్వానికి రిపోర్టు చేశామని, కలెక్టర్‌గారి ఆదేశాల మేరకు కంపెనీలకు నోటీసులు కూడా అందించామని తహశిల్దార్ తెలిపారు.ఆర్ పంచనామాలు ఇచ్చిన తరువాత తగిన చర్యలు చేప్ట భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భూమిని అని వ్రాయిస్తామని తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి బిజెపి ఆర్థిక సహాయం



*గట్టుప్పల్,29ఏప్రిల్,ప్రభాతవార్త:*

తెరటుపల్లి గ్రామానికి చెందని నిరుపేద మహిళ కిన్నెర భూలక్ష్మి కుమార్తె వివాహానికి అవసరమైన వంట సామానులు,బడి బాసన్ల రూపంలో ఆర్థిక సహాయాన్ని బిజెపి పార్టీ తరుపున మంగళవారం మండల బిజెపి నాయకులు అందజేశారు.సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఎల్లప్పుడు ఆదుకోవడానికి ముందుండే పార్టీగా బిజెపి తన బాధ్యతను నిర్వర్తిస్తూ ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల బిజెపి పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళి



*గట్టుప్పల్,29ఏప్రిల్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెల్మకన్నె గ్రామంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల తూటాలకు బలైన భారతీయ హిందూ బంధువుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మంగళవారం నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని దీపారాధన,మౌన ప్రార్థనలతో అమరులకు గౌరవంగా నివాళులర్పించారు.దేశానికి సేవ చేస్తూ అమరులైనవారికి ఈ విదంగా నివాళులర్పించడంద్వారా జాతీయ సంఘీభావాన్ని ప్రదర్శించారు.




## కొమరయ్య లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం ఎన్నికలు



*చండూరు,29ఏప్రిల్,ప్రభాతవార్త:*

దొడ్డి కొమరయ్య లేబర్ కాంట్రాక్ట్ సంఘం లిమిటెడ్ చండూరు సంఘం అధ్యక్షులుగా,ఉపాధ్యక్షులుగా,కార్యదర్శులుగా,డైరెక్టర్‌లుగా తొమ్మిదిమంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చండూరు మున్సిపాలిటీలో గల డాబంగ్లాలో దొడ్డి కొమరయ్య లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి.ఎలక్షన్ ఆఫీసర్‌గా అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరి పదవికాలం నేటి నుండి 5 సంవత్సరాలు కాలపరిమితి ఉంటుందని చెప్పారు.అధ్యక్షులుగా మోగుదాల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు,డైరెక్టర్లుగా పులకరం లక్ష్మయ్య,నల్ల వెంకయ్య,నల్ల పెద్ద చంద్రయ్య, కొండ్రెడ్డి నరసింహ, సంకబుడ్డి బుచ్చయ్య,గొల్లూరి మారయ్య,ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. అధ్యక్షులు మోగుదాల వెంకటేశం మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ సంఘానికి అన్ని విధాలుగా ఎల్లవేళలా పని చేస్తామని హామీ ఇచ్చారు.

## గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం



*గట్టుప్పల్,29ఏప్రిల్,ప్రభాతవార్త:*

భారతీయ జనతాపార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో నామాపురం గ్రామంలో మంగళవారం గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియజేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిజమైన లబ్దిదారులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు, నచ్చినవాళ్లకు పెట్టి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.రాజకీయాలకు తావు లేకుండా నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. అర్హత కలిగినవారికి రేషన్ కార్డులు అందించాలని కోరారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా దళారులు ప్రజలవద్దనుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,దీంతో నిజమైన లబ్దిదారు లకు రేషన్‌కార్డులు అందడంలేదనిఅన్నారు..నిజమైన లబ్దిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు.ప్రధాన మంత్రి యోజనపథకం కింద ఇండ్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని,రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వం వాటా ఎక్కువగా ఉన్నా,రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుం టున్నారన్నారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు యల్లప్ప ఆధ్వర్యం లో జరుగగా జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ,జిల్లా కౌన్సిల్ మెంబర్ రాపోలు గోపీనాథ్,మండల ఉపాధ్యక్షుడు జంపాల సుధాకర్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పగిళ్ల శ్రీను,వర్కాల నరసింహ,భారత నాగరాజు,ఇడం రాజు, పాల్గొన్నారు.

## నూతన మోటర్‌పంపు పనితీరును పరిశీలించిన ఏఈ

*మర్రిగూడ,29ఏప్రిల్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి సహకారంతో 1లక్ష 70వేల రూపాయలతో మంజూరు అయిన మోటర్ పంపును మండలంలోని కొండూరు గ్రామంలో బోరుకు అమర్చారు. మోటార్ పనితీరును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రావణ్‌కుమార్,డైరెక్టర్ బాయికాడ ఏడుకొండలు,మాజీ ఉప సర్పంచ్ తన్నీరు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 139 వ మేడే వారోత్సవాలను వాడవాడిలా జరపండి

ఐ ఎఫ్ టి యు గడపాటి శంకర్ ఆధ్వర్యంలో పిలుపు.......

**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 29** చికాగో కార్మిక పోరాట అమరవీరుల స్ఫూర్తితో భారత కార్మిక వర్గం తమ హక్కులు, సౌకర్యాలు కోసం, వేతనాల పెరుగుదల, కనీస జీవన ప్రమాణాలను, మెరుగుపరచాలని కార్మిక వర్గం బలమైన పోరాటాలను నిర్వహించాలని,ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డపాటి శేంకర్అన్నారు, నకిరేకల్ లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)139 వ మే డే వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కర్యదర్శి అంబటి చిరంజీవి, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గడపాటి శెంకర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం మెరుగైన సౌకర్యాల కోసం పని దినాల, గంటల తగ్గింపు కోసం కార్మిక వర్గం పోరాటాలు చేస్తుంటే మరోపక్క మోడీ ప్రభుత్వం కార్పోరేట్, పెట్టుబడు దారులకు ఊడిగం చేస్తూ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దుయ్యబట్టారు,కార్పొరేట్ సంస్థలైన ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టి, జిందాల్, ఆదాని, అంబానీ సంస్థలు లాంటి వారు కార్మికుల శ్రమను దోచుకోవడానికి రోజుకు 12 లేదా 13 గంటలు పనిచేయాలని, చేయించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడం ను తీవ్రంగా వ్యతిరేకించారు, 29



కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా చేసి, ఆధునిక టెక్నాలజీ ఏ ఐ తో కార్మిక వర్గానికి ఉరి తాళ్లుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ చేస్తూ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ, కనీస వేతనాలను అమలు చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు,ప్రతి కార్మికుడి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, హమాలి, ఆటో డ్రైవర్లకు, గిగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం మోటారంగ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయడం లేదని అన్నారు, దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన పర్మనెంట్ ఉద్యోగం కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని చెప్పి, స్మార్ట్ సిటీ,డిజిటల్ ఇండియా, జన్ ధన్ యోజన, మేకిన్ ఇన్ ఇండియా లాంటి కొత్త కొత్త పేర్లు చెప్పి ఒక్కొక్క ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని ధ్వజ మెత్తారు, అడవుల నుండి ఆదివాసీ, గిరిజనులను గెంటివేస్తూ అటవీ సంపదను విదేశీ, స్వదేశీ బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టుటకు తీవ్ర ప్రయత్నాలు మోడీ అమిత్ షా లు కొనసాగిస్తూ అర్బన్ నక్సలైట్లు పేరుతో ఆదివాసి,గిరిజనులను కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగించడం లేదని, ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో కార్పొరేట్ల ప్రభుత్వమే పాలన కొన సాగిస్తుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్య మించాలని పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జి రవి, బొజ్జ యాదయ్య, చంద్ర శేఖర్, నరేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ కార్డ్ పంపిణి కార్యక్రమం

*నకిరేకల్ .ఏప్రిల్ 29. ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ 20242026 రెండు సంవత్సరాల క్రియాశిల సభ్యత్వాల కార్డ్స్ పంపిని కార్యక్రమం. నకిరేకల్ లోని ఫ్రేస్ క్లబ్ యందు జరిగినది , ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి (మాజి)యాతాకుల అంజయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డ్స్ అతి ముఖ్యమైనవి ప్రమాద భీమా అయిదు లక్షల వరకు కలదు తగు జాగ్రతగా దాచుకోవాలని వారన్నారు, అదేవిధంగా అన్ని మండలాల్లో గ్రామకమిటీలను మండల కమిటీలను అనుబంద కమిటీలను అతిత్వరలో ఎన్ను కోవాలని సమావేశాలు ఏర్పాటు చేసుకొని ,అన్ని కమిటీల యందు తప్పని సరిగ్గా ప్రాదాన్యత ఉండేటట్లు వేసుకోవాలని త్వరలో అన్ని మండలాలు మనపరిశీలకుని తో కలిసి తిరిగి కమిటీలన్నిపూర్తిచేస్తామని ఇందుకు అందరు ఏకగ్రీవంగా సహకరించారని వారన్నారు ఇంకా ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీదర్ రెడ్డి ,అదికార ప్రతినిధి మాజి నక్కా రాంభనేష్ ముదిరాజ్ ,మాజి కార్యదర్శి లింగాల యాదయ్య , రాష్ట్ర యస్సీ సేల్ మాజీ ప్రధాన



కార్యదర్శి శ్రీ గద్దపాటి వెంకటేశ్వర్లు ,బిసి సెల్ రాష్ట్ర మాజి కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ దొమ్మాటి సైదులు ,నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ బందారపు శివరాంప్రసాద్ , నకిరేకల్ పట్టణ మాజి అద్యక్షులు శ్రీ పసుపు లేటి క్రృష్ణా రెడ్డి, నకిరేకల్ మండల పార్టీ మాజీ కార్యదర్శి నకిరేకంటి సతీష్ కుమార్, నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చింతా రాజు, నకిరేకల్ పట్టణ మాజి కార్యదర్శి శ్రీ యస్ కే లతీఫ్ ,చెర్వున్నారం గ్రామ విద్య కమిటీ చైర్మన్. గాజులు ..బిక్షం సీనియర్ నాయకుడు శ్రీ చెందే సైదులు,సంగిశెట్టి తిరుమలేష్ ,తదితరులు పాల్గొన్నారు

## యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** యువత గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు, ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిసై జీవితాన్ని నాశనం చేసు కోకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మల్లం యాదయ్య 29వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తో కలిసి ఆయన ప్రారం భించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ మల్లం యాదయ్య ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ మృతి చెందాడని ఆయన కుమారుడు మహేష్ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాలలో పనిచేస్తూ విద్యార్థి యువజన సమస్యలపై పోరాటాలు చేస్తూ సమాజ మార్పుకు తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం గంజాయి, మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ లపై ఉక్కు పాదం మోపి వాటిని అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఐపీఎల్ బెట్టింగ్ లను నిషేధించాలన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా గ్రామంలో ప్రతి ఏటా క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు కూనూరు గణేష్, వడ్డగాని మహేష్, దేశబోయిన నర్సింహా, ఆరూరి నర్సింహా, గోలి సాయికిరణ్, ఆరూరి పవన్, మేడి మనోజ్, నూతనకంటి లింగస్వామి, గుర్రం అరుణ్, కూరాకుల శివశంకర్, రోహిత్, మధు, స్వామి, యశ్వంత్, సీపీఎం నాయకులు నాతి వెంకటరామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బొమ్మలరామారం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



: వడ్లు కొనుగోలు కేంద్రాలను మండలంలోని రామలింగంపల్లి. జలాల్పూర్. చీకటిమామిడి.గ్రామ క్లస్టర్లలో వడ్లు కొనుగోలు కేంద్రాలను పాక్స్ చైర్మన్ బాల నరసింహ. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్ద మడుగు రాజేష్ పైలెట్. మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ శ్రీనివాస్ రావు హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ వడ్లు కొనుగోలు కేంద్రాలలో నిరక్ష్యంల్ల వహించొద్దని సమయపాలన పాటించి రైతులు కాంటాలు వేసుకోవాలని వారు సూచించారు.ఎండాకాలం కావడంతో పాక్స్ చైర్మన్ గుదే బాల నరసింహ హమాలీలకు రైతులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం. పాక్స్ డైరెక్టర్లు ముదిగొండ శ్రీనివాస్. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొలాగౌని వెంకటేష్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్.ఆగయ్య. బెద్య నాయక్. మర్రి ఆగం రెడ్డి. రాగుల బలరాం. ప్యాచ నాయక్. రాజా నాయక్ చిన్న రాంరెడ్డి. మొటేగట్టయ్య. మరియు రైతులు పాల్గొన్నారు




## షిరిడి ఐశ్వర సాయి మందిరం 18వ వార్షికోత్సవం

.....జ్ఞాన సరస్వతి దేవి పదవ వార్షికోత్సవం



**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 29** నల్గొండ జిల్లా నకిరేకల్ లోని ఐశ్వర్య సాయి మందిరం 18వ వార్షికోత్సవం, శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పదవ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు సరస్వతి దేవికి ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు అభిషేకాలు , గోపూజ కార్యక్రమము తదానంతరము శ్రీ దక్షి ణామూర్తి అభిషేకము ,అష్టోత్తరము, శతనామావళి పూజా కార్యక్రమం, మధ్యాహ్నం హారతి తదనంతరం శ్రీ కామినేని దుర్గాప్రసాద్ నాగ శిరోమణి, విఎన్ఆర్ మిల్ ప్రొడక్ట్స్ వా వారి సహకారంతో వెయ్యి మందికి మహా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ఉపాధ్యక్షుడు తోనుపునూరు శ్రీనివాసు, తోనుపురు రాంబాబు,, వలిశెట్టి స్వప్న, కందగట్ల మమత బండారు వేణుగోపాల్, పిల్లలమర్రి సునీత, జెర్రీ గల శ్రీనివాసు వలిశెట్టి బిక్షము, దాచేపల్లి శ్రీనివాసు, ట్రస్ట్ సభ్యులు, సేవా కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## సిటీ బస్సులను చిట్యాల వరకు పొడిగించాలి

వెలిమినేడుకు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి!!

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు వినతి



**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు వచ్చే సిటీ బస్సులను చిట్యాల వరకు పొడిగించాలని కోరుతూ చిట్యాల మండలంలోని వెలిమి నేడు ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లకు వినతిపత్రం అంద జేశారు. హైదరాబాద్ కు వెళ్లేందుకు వెలిమినేడు, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామాల ప్రయాణీకులే కాకుండా రామన్నపేట, మునుగోడు మండలాల నుంచి వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారని తెలిపారు. చిట్యాల మీదుగా నార్కట్ పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, ఖమ్మం జిల్లా నుంచి బస్సులు నిత్యం ప్రయాణికులతో నిండి ఉంటున్నాయన్నారు. దీంతో ఇక్కడి వారికి ఆ బస్సుల్లో ఎక్కేందుకు వీలుకావడం లేదని తెలిపారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు వచ్చే సిటీ బస్సులను చిట్యాల వరకు పొడిగిస్తే వేలాది మంది ప్రయాణికులకు సౌకర్యం సౌలభ్యంగా ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లా నుంచి హైదరాబాద్ కు వెళ్లే ఎక్స్ప్రెస్ బస్సులను వెలిమినేడులో ఆపడం లేదని, వెలిమినేడులో ఆపితే ఇతర ప్రాంతాలకు వెళ్లేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వెలిమినేడు గ్రామానికి ఇదివరకు హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సు ఉండేదని, దాని వల్ల ఎంతో మందికి ఉపయోగకరంగా ఉండేదని నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# నల్లగొండ వార్త

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి"

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్29, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తో భూ యజమానులకు అనేక సమస్యలు తెచ్చిందని ఆ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నట్లు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా శాలి గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన భూ భారతి చట్టం రైతులకు వరం లాంటిదని, నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా భూ సమస్య లన్నింటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని , భూ భారతిలో సమస్య లను పరిష్కరించడానికి తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు అధికారం ఇచ్చినట్లు చెప్పారు . 80 శాతం సమస్యలు స్థానిక తహ సిల్దారే పరిష్కరించేదుకు అవకాశం ఉన్నదని ఎంపీ వివరించారు . రాష్ట్ర ప్రభుత్వం పేద



ప్రజల కోసం ప్రకటించిన రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లా డుతూ ధరణితో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన చట్టం భూభారతి ని తీసుకువచ్చిందన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేసిందన్నారు . 21 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు . తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని ఎమెల్సీ శంకర్ నాయక్ తెలిపారు . రికార్డుల సవరణకు భూ భారతిలో ఆ అవకాశం ఉందని



భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించి ఏవైనా తప్పులుంటే సరి చేయనున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు . ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని సరైన ఆధారాలు రికార్డులు ఉంటే రైతుల భూములను ఎవరు అన్యాక్రాంతం అవడానికి భూ భారతిలో అవకాశమే లేదని అన్నారు . అవగాహన సదస్సు లో నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి , పి ఏ సి ఎస్ అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ నరసింహ, మహేందర్ రెడ్డి, తహసిల్దార్ సైదులు,ఎంపీడీవో జ్యోతి, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు .

## దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు రెవెన్యూ కలెక్టర్, నారాయణ అమిత్**

**నల్గొండ ఏప్రిల్ 29 ప్రభాతవార్త** మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 33 మంది పిర్యాదు దారులు ఫిర్యాదులను సమర్పించారు. ఇందులో 19 వివిధ శాఖలకు సంబం ధించిన ఫిర్యాదులు రాగా, 14 రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలు ఉన్నాయి.ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారు లతో మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం సమర్పించే దరఖాస్తులను జిల్లా అధికారులు ప్రత్యేకంగా పరిశీలన చేయాలని, ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వారి శాఖ పరిధిలో పరిష్కరించేవి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకవేళ పై



స్థాయిలో ఫిర్యాదు పరిష్కారమయ్యేలా ఉంటే పై స్థాయికి వెంటనే పంపించాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,చండూరు ఆర్ డి ఓ శ్రీదేవి, ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు .

## పోలీసే మీకు భరోసా !

**ఎస్సై సాయి ప్రశాంత్**



**ఏప్రిల్ 29 ప్రభాత వార్త తిప్పర్తి** తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదసూరారం గ్రామంలో మంగళవారంమిషన్ పరివర్తన్ కార్యక్రమం నిర్వ హించారు. 100 మంది గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ప్రజలకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు:"పెద్దమనుషులు లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు రండి – ఎవరి మీద ఆధారపడకండి, పోలీసే మీకు భరోసా ఇస్తుందని తిప్పర్తి ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూనేరం జరిగినప్పుడు లేదా అను మానాస్పద పరిస్థితులు కనిపించినప్పుడు మధ్యవర్తులను ఆశ్రయించ కుండా, ఏమైనా చర్చించకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని స్పష్టం చేశారు.మధ్యవర్తులు న్యాయం ఆలస్యం చేస్తారని, బాధితులకు నష్టం కలిగించే అవకాశం ఉందని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఎప్పుడూ ప్రజల సమస్యలకు ఓపెన్ అని, భయం లేకుండా నేరుగా పోలీసులను సంప్ర దించాలనే సూచన ఇవ్వబడింది.ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్, ఏఎస్ఐ లింగయ్య, పోలీసు కానిస్టేబుళ్లు ప్రకాశ్ మరియు వెంకటేష్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు

**దేవరకొండ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మండలంలోని మడమడక గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నుంచి పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రవీంద్ర కుమార్ గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బిఆర్ఎస్ లో చేరిన ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కెసిఆర్ హాయంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇంకా ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుభాష్ , వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, చాట్ల రాములు, వాజిద్, తులసిరామ్, ప్రవీణ్, గణేష్, యాదగిరి తదితరులు ఉన్నారు.



## వడ్ల రవాణాకు ప్రధమ ప్రాధాన్యం

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్**



**నల్గొండ. ఏప్రిల్ 29. ప్రభాతవార్త** వడ్ల కొనుగోలు కేంద్రాల కు లారీలు పంపడం ప్రధమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని, అవసరం ఐతే ట్రాక్టర్లు, డి సి ఎమ్ ల ను సైతం సమకూర్చుకోవాల్సిందిగా పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ పి పి సి భాధ్యులకు స్పష్టం చేశారు. మంగళవారం నాడు ఆయన నల్లగొండ లో ..మాట్లా డుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల కు లారీలు సకాలం పంపేలా అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని రఘునందన్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం లారీ కాంట్రాక్టర్ ల తో ఈ మేరకు ప్రత్యేక సమావేశం జరిగిందని రఘునందన్ వివరించారు.వడ్ల రవాణా కు ఆటంకం కలగకుండా.. అప్పటికప్పుడు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ ల ను, డి సి ఎమ్ ల ను సైతం ధాన్యం రవాణా కు సమకూర్చుకోవాలని రఘునందన్ వడ్ల కొనుగోలు కేంద్రాల కు సూచించారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

**కట్టంగూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన కట్టంగూరులోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ మాట్లాడుతూ బాల్యవివాహల చేస్తే వాటివలన కలిగే అనర్ధాలను, పెళ్లిళ్ల చేసి వాళ్ళ బంగారు భవిషత్తు పాడుచేయకుండా చూడాల్సిన బాధ్యత అందరి బాధ్యత అన్నారు.బాల్యవివాహాలు, మేనరికపు వివాహాలు జరగకుండా గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. కాన్పుకి కాన్పుకి మధ్యలో సమయం పాటించా లని, అలాగే పోషణ పక్షంలో పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని గురించి గ్రామాల్లో ఐసిడిఎస్, ఆశా వర్కర్లు వివరించాలన్నారు. అనంతరం బాల్యవివాహ విముక్త్ భారత్ ప్రతిజ్ఞ, పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రుద్రభట్ల యుగంధర్ శర్మ, ఐసిడిఎస్ శారదారాణి, అశ్రీత, కోఆర్డినేటర్ శోభారాణి, ఝాన్సీ, అంగన్వాడీ టీచర్లు ఎరుకల పద్మావతి, నర్సింగ్ చంద్రకళ, తొట్ల మంగమ్మ, మేకల బిక్షమమ్మ, శ్రీరామడుగు లలిత కుమారి, చింతల శోభారాణి, కక్కిరేణి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే భూభారతి చట్టం

తుర్కపల్లి ,ఏప్రిల్ 29 ప్రభాతవార్త

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే భూభారతి చట్టమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు భూభారతిలో పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని రైతుల బాధలను తీర్చడమే ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు భూభారతి చట్టం రైతులకు చుట్టమని చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలను రూపొందించడం చట్టం అమలు పరచడానికి క్షేత్రస్థాయి అధికారులు ఏర్పాటు భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూభారతి పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అనే నాలుగు మూల స్తంభాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొని రావడం జరిగిందని అన్నారు రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందని ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చుటకు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సుల ద్వారా పూర్తిగా అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యను కలెక్టర్ ద్వారా కానీ కోర్టు ద్వారా కానీ పరిష్కరించే విధంగా ఉండేవని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు వచ్చి సమస్యలపై దరఖాస్తులు ఇవ్వాలంటే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూభారత్ చట్టం ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందని సమస్యను బట్టి తహసిల్దారు ఆర్డిఓ కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చని అన్నారు త్వరలో గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పాలన అధికారి జిపిఓ. నియమించబోతుందని అన్నారు భూభారతి చట్టం ఏప్రిల్ 14న ప్రారంభించి నాలుగు





మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక మండలంలో అమలు చేస్తామని అక్కడ ఏమైనా సమస్యలు లేకపోతే భూభారతి చట్టంలో మార్పులు తెచ్చి సమస్యలను తీరుస్తామని తదుపరి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో భూభారతి చట్టం అమలు జరుగుతుందని అన్నారు భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలామందికి బతకడానికి భూమిని ఆధారం ఆ భూమి తనదని నిరూపించుకునేందుకు పట్టాదారు పాస్బుక్కు ఉండాలని భూభారతి చట్టం ద్వారా 13 బి లకు పాస్బుక్ నందు అలాగే 2020 అక్టోబర్లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితము స్టాంపు పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగు చేస్తున్న వారు దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టా పాస్బుక్ నందు అప్డేటెడ్ చేస్తామని ఈ అవకాశం ధరణిలో లేదని అన్నారు గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునే వారిని భూభారతి చట్టం అమల్లో భాగంగా వారసత్వం భవతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామపంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తారని ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని అలాగే పాతీ అమలు అయిన తర్వాత కూడా మార్పులు అపీలు చేసుకోవచ్చని అన్నారు ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నా ప్రతి గ్రామంలో సదస్సును నిర్వహించి ప్రతి రైతుకు వన్ని అందజేస్తామని ఏదైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు విస్తీర్ణంలో మార్పులు మిస్సింగ్ సర్వే నెంబర్లు సవరణ లాంటి ప్రతి సమస్యకు మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారని తెలిపారు ఆధార్ వల్ల ప్రతి ఒక్కరు భూమిని భూధార్ అనే యూనిక్ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూభారతి పోర్టల్ లో అప్లోడ్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు తెలిపారు రాబోవు రోజుల్లో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని అన్నారు రైతు సంఖ్యలు విడిపించేలా భూభారత్ చట్టం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించడం జరుగుతుందని అన్నారుఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ అధినేత 27న వరంగల్లో ఆయన మాట్లాడుతూ ప్రతిదీ పేల్ పేల్ పేల్ అని మాట్లాడాలని అన్నారు 10 సంవత్సరాలు పాలన చేసిన ఆయనను ప్రజలు ఛీ కొట్టినా కానీ బుద్ధి రాలేదని అన్నారు గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓడిపోయిన అహంకారం మాత్రం తగ్గలేదని అన్నారు తాను ఢిల్లీ పార్లమెంటు సమావేశాల్లో 100!! హాజరయ్యానని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ఒక్కసారి వచ్చి ప్రజా సమస్యలను వివరించే ప్రతిపక్ష నాయకుడే లేకుండా పోయారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్పై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరారెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ఏసీపీ రమేష్ కుమార్ తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి నాయకులు ధనావత్ శంకర్ నాయక్ ఏలగల రాజయ్య చాడ భాస్కర్ రెడ్డి బో రెడ్డి హనుమంత రెడ్డి సోన్నాయిల రఘు శత్రు నాయక్ ధనావత్ భాస్కర్ నాయక్ రాజారాం నాయక్ దేవరుపాల ఐలయ్య సీఐ కొండలరావు ఎస్సై తక్యుద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ కల్పన ఆర్ఐలు జహంగీర్ రఘు రామారావు ఏవో ఉమాశ్రీ ఏపిఎం యాదగిరి అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఖబరస్థాన్లో బయల్పడిన రాగి శాసనాలు



కోదాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

పట్టణం లోని పాత కబరస్థాన్లో పురాతన శాసనాలు బయటపడ్డ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఓ వ్యక్తి భూస్థాపత కార్యక్రమం కోసం గుంత తవ్వుతుండగా పురాతన రాగి పలకలు బయటపడ్డయి. డీఎస్పీ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక కబరస్థాన్ లో గుంత తవ్వుతుండగా పలు రకాల భాషలలో ఉన్న రాగి పలకలు లభ్యమయ్యాయని వక్ఫ్ బోర్డ్ సభ్యులు సమాచారం ఇవ్వడంతో వాటిని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వాజిద్ అలీ ,పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ఆర్ఐ రాజేష్, పోలీస్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం



మునగాల ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామ మాజీ సర్పంచ్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి. శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందుసిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. మండల పరిధిలోని కొక్కిరేణి, జగన్నాధపురం గ్రామాలలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సైదా, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య , దేశిరెడ్డి. స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి, మండవ .వెంకటాద్రి, సుంకరి. పిచ్చయ్య, రావులపెంట రమేష్, శాఖ కార్యదర్శి సరికొండ .నాగరాజు, కిన్నెర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే మొదలైన పాఠశాల, కళాశాలల అడ్మిషన్ల గోల...

- అడ్మిషన్లకై టీచర్లు, లెక్చరర్లతో ఇంటింటికీ ప్రచారం
- ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లకు అడ్మిషన్ల టార్గెట్
- పాఠశాలలు, విద్యార్థుల ఇండ్ల చుట్టూ పిఆర్వోల అడ్మిషన్ల కుస్తీలు

హుజూర్నగర్టౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం అధికారికంగా సెలవులు ఇచ్చిన తరుణంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, తమ విద్యాసంస్థలలో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లకు మండు వేసవిలో అడ్మిషన్ల టార్గెట్లు పెట్టి గ్రామాలు, పట్టణంలోని వీధులలో అడ్మిషన్ల కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తువిద్యార్థులను చేర్పుకొని అడ్మిషన్లు పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతున్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లోని హుజూర్నగర్, మేళ్లచెరువు,చింతలపాలెం, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడులలోని గ్రామాలలో పలు కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అడ్మిషన్లకై అందులో పని చేస్తున్నఉపాధ్యాయ బృందంతోపాటు కొంతమంది పిఆర్వోలు రకరకాల మోడల్ విద్యను అందిస్తామని ఐఐటి, ఏఐఈఈఈ, నీట్, సిఏ, పోటీ పరీక్షల శిక్షణవంటి ప్రత్యేకమైన విద్య మాకే సొంతం అంటూ రంగురంగుల కరపత్రాలను ముద్రించుకొని అడ్మిషన్లు పొందడానికి తల్లిదండ్రులను మాయమాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. మా పాఠశాల లేదా కళాశాలలో ముందస్తుగా చేరితే ఏసి క్యాంపస్లో సీటుతోపాటు ఫీజులో రూ.20 నుంచి రూ.40వేల రాయితీ సొంతమవుతుందని, అతి తక్కువ సీట్లు మాత్రమే ఉన్నాయని మోసపూరిత ఊకదంపుడు ప్రచారాలతో వేసవిలోని ఎండలను మైమరిపించేలా చల్లని మాటలు మాట్లాడుతూ అడ్మిషన్ల టార్గెట్లను పూర్తి చేస్తున్న పరిస్థితి అన్నిచోట్లా కనపడుతుంది. ప్రతిరోజూ ఆయా గ్రామాలలో నిద్రలేచిన వెంటనే అడ్మిషన్ల కోసం వచ్చిన ఉపాధ్యాయులోలేదా పిఆర్వోలో కనపడుతూ మా దగ్గరకు మీ పాప లేదా బాబు చేరితే 10వ తరగతి పూర్తికాగానే ట్రిపుల్ ఐటి సీటు లేదా ఏఐఈఈఈలో ప్రావీణ్యత వస్తుందని అలాగే 10వ తరగతి పూర్తయిన వారికి ఇంటర్తోపాటు నీట్, సిఏ, జెఈఈ మెయిన్స్ అడ్వాన్స్, ఐఎఎస్ ఇంటిగ్రేటెడ్ చదువు చెపుతామంటూ లక్షలాది రూపాయలను ఫీజులు తీసుకుంటూ తల్లిదండ్రులను దోపిడి చేస్తున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కార్పోరేట్ కాలేజీలకు సంబంధించివారు నియమించుకున్న పిఆర్వోలు ఇంటింటికి ప్రత్యేకంగా వస్తూ 10వ తరగతిలో మంచి మార్కులు వస్తే ఫీజు రాయితీ, అలాగే ముందస్తుగా అడ్మిషన్ పొందితే మరింత రాయితీ అంటూ తల్లిదండ్రులను తమ మాటలతో ఆకర్షించి అడ్మిషన్లు తీసుకుంటున్న పరిస్థితి ఉంది. అయితే అడ్మిషన్ల విషయంలో కార్పోరేట్ కళాశాలల తీరు చూస్తే నియోజకవర్గంలో అన్ని పాఠశాలలో ప్రతిభావంతులైన మెరిట్ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని అడ్మిషన్లు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విద్యార్థుల విషయంలో మెరుగైన ఫలితం రావడం వల్ల ఫీజులో రాయితీ ఇచ్చి ఇంజనీరింగ్, మెడిసిన్లో సీటు వచ్చేలా ప్రత్యేక శిక్షణ ఇస్తామని వారిని మాయమాటలు చెప్పి కళాశాలలో చేరేలా ఎత్తులు వేస్తున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో ఈ కార్పోరేట్ విద్యా సంస్థల పిఆర్వోలు, అధ్యాపకులు 2, 3 సార్లు ప్రచారాలు పూర్తి చేసి చాలాచోట్ల అడ్మిషన్లు పొందారు. ఇక పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్లు పెట్టి మండుటెండల్లో ప్రచారాలకు పంపిస్తున్నారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న ఈ ఉపాధ్యాయులు బతుకుతెరువు కోసం తప్పనిసరి పరిస్థితుల్లో అడ్మిషన్ల కోసం గడప గడపకు వెళ్లి రాజకీయ నాయకుల మాదిరిగా హామీ లు గుప్పించి అడ్మిషన్లు పూర్తి చేస్తున్నట్లు కొంతమంది ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. అనేకచోట్ల వేసవి సెలవుల్లో సైతం ప్రత్యేక తరగతులు అప్పుడే ముందస్తుగా 10వ తరగతి, ఇంటర్ పాఠాలు బోధిస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నా విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదు. అనేకమంది అధికారులకు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఇచ్చే ముడుపులు తీసుకుంటూ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ ప్రైవేట్ పాఠశాల లు, కళాశాలల వల్ల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్లు రావడం లేదని అందుకు కారణం ప్రైవేట్ పాఠశాలల అనుమతి లేని ఊకదంపుడు ప్రచారాలే కారణమని ప్రభుత్వ, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘం నాయకులు పేర్కొంటున్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు రక్షణ కల్పించాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలులో ప్రధాన భూమిక పోషిస్తూ అర్హులైన వారికి అభివృద్ధిసంక్షేమ పథకాలు అందించడంలో ఉన్నతాధికారులకు సహాయకారిగా ఉంటున్న పంచాయతీ కార్యదర్శులవిధి నిర్వహణలో జరుగుతున్న దాడుల పట్ల వారు ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు.దీనిపై మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో. ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిడిఓ. శేషగిరిశర్మకు సంఘంఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. వివరాల్లోకెళితే మిర్యాలగూడ మండలంలోని దిరావత్‌తండా పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కోలాసాయికుమార్ ఇందిరమ్మఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలనలో పరిశీలన అధికారికి సహాయకారిగా ఈనెల 28న విధులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన పానుగోతు నాగరాజు అకారణంగా దాడి చేసి పరుష పదజాలంతో, బూతులతోదూషించాడన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి సంఘం ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేస్తూ తీవ్రమైనఎండ వేడిమిని తట్టుకుంటూ గ్రామాల్లో తమ ఆరోగ్యాన్ని సైతంలెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న



తమపైదాడులకు పాల్పడడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు కోడిరెక్క శైలజ, మండల అధ్యక్షులు నూకల రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, బంటు మహేష్,పూసపాటి నరేష్, భద్రయ్య, సింగం వెంకటరమణ,లావణ్య మాతంగి ప్రసాద్, మంద రమేష్, టంగుటూరి శ్రీనివాస్, జగదీష్, రవికిరణ్, వినయ్‌కుమార్, గాయత్రి, బంటు విజయ్, జెస్సికా, సాయికుమార్,బంటు సైదులు, కిషన్, సాజిద్, అనూష,బంటు రేవతి, జ్యోతి, నిర్మిత, సృజన, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు టీకాలతోనే వ్యాధులు నివారణ

త్రిపురారం,ప్రభాత వార్త.

పశువులను వ్యాధులనుండి కాపాడుకునేందుకు ముందస్తు టీ కాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలను కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి, అంజనపల్లి గ్రామాలలో అంజన పల్లి పశువైద్య లు డాక్టర్ సంకల మద్ది శశికళతో కలిసి 42 తెల్లజాతి, 579 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భాషలకు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండి తగిన సమయంలో వైద్యం



చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్ రామ్ కోటి, ఎండి అసీం, సిబ్బంది కృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి.

త్రిపురారం. ప్రభాతవార్త :



సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులకు భంగం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దైద శీను అన్నారు. మంగళవారం స్థానికంగా సిఐటియు మండల కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి తో కలిసి మాట్లాడుతూ వచ్చే నెల ఒకటిన నిర్వహించనున్న మేడే ఉత్సవాల సన్నాక సమావేశంలో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంవత్సరంలో పనిచేస్తున్న కార్మికులందరూ మే డే ఉత్సవాలలో పాల్గొని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి శంకర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

వేములపల్లి, ఏప్రిల్ 29ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తాజా మాజీ గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యుడు ముండ్ల కళ్యాణ్ యాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు.శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు,తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ కుమార్ సహాయంతో ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నాడు. మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 50,000 చెక్కును ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ సాయి యాదవ్, మున్నా అఖిల్ యాదవ్, పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి బాబుకు సన్మానం

రామన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి గా స్థానిక డాన్ బాస్కో హై స్కూల్ ప్రిన్సిపాల్ పి.జి .వి చిట్టి బాబు ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం వలిగొండ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన మచ్చ గిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్ బాస్కో హై స్కూల్ సిబ్బంది, చిట్యాల లోని అగస్త్య స్కూల్ సిబ్బంది, నల్లగొండలోని ఆర్ఆర్ విద్యా క్షేత్ర స్కూల్ సిబ్బంది చిట్టిబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జనార్దన్ రావు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి ,మను, నవీన్, సౌమ్య, అనిల్, అశ్వత్, శ్రీకాంత్, సునీత, మహాలక్ష్మి, మాధవి, శోభ, రోషనారా, రేష్మ జవేరియా, సంతోష, లింగస్వామి, శ్రీరామ్, నరసయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు



మిర్యాలగూడ వార్త

## మేడే వేడుకలను వాడవాడలా నిర్వహించాలి

### -ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు సయిద్

మిర్యాలగూడ ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులుఎండి సయిద్ పిలుపునిచ్చారు.కారు, జీపు అడ్డా వద్ద పట్టణంలోని ప్రధాన కూడలిలో సిపిఐ, ఏఐటియూసి దిమ్మెలకుపెయింటింగ్ వేస్తున్న సందర్భంగా మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేసే ప్రయత్నం, కుట్రలను కార్మిక లోకంతిపి కొట్టాలన్నారు. మేడే వేడుకలను వాడవాడలా నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధానకార్యదర్శిఅస్లర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపానాయక్, కోశాధికారి వెంకన్న, శ్రీనివాసరాజు, జానయ్య, రఫీ, పాష, హాజీతదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ అసుపత్రులపై అకస్మిక తనిఖీలు

### -నిబంధనలు పాటించని అసుపత్రులను సీజ్ చేస్తాం

### -డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



నిబంధనలు పాటించని ప్రైవేట్ అసుపత్రులను సీజ్ చేస్తామని నల్లగొండ డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పిసిపిఎన్డీటీ యాక్ట్ స్పెషల్ డ్రైవ్లో భాగంగా పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి రివర్‌హాస్పిటల్, దివ్యహాస్పిటల్, స్పందనహాస్పిటల్, సాహితీ హాస్పిటల్, మరో రెండు ప్రైవేట్ అసుపత్రులను పరిశీలించి హాస్పిటళ్ల వసతులు రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. అన్ని అనుమతులు తీసుకొని అసుపత్రులు నిర్వహించాలని, స్కానింగ్ సెంటర్లలోరేడియేలజిస్ట్ పాతాలజిస్ట్ వైద్యుల క్వాలిఫికేషన్ ఫీజు సేవల వివరాలు ప్రదర్శించాలన్నారు. లోపాలు గుర్తించిన వారికి నోటీసులిచ్చి పరిష్కరించకోకపోతే సీజ్ చేస్తామన్నారు. రికార్డు నిర్వహణ సరిగా లేని క్షేత్ర స్కానింగ్ సెంటర్, సాహితీ హాస్పిటల్‌కు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పివో డాక్టర్ అరుంధతి,డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి, సిహెచ్ఓలు నర్సింహా, మోతీలాల్, హెచ్ఈఓ ప్రభాకర్ తదితరులు

## వాజ్‌పేయ్ పాదయాత్ర పాదచారులకు సన్మానం



నేరేడుచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త

దివంగత మాజీ ప్రధానమంత్రిఅటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా గతంలో వాజ్ పెయ్ నేరేడుచర్ల లో పాదయాత్ర చేసిన సమయంలో పాదయాత్రలోపాల్గొన్న సంఘ్, బిజెపి బాధ్యులు దొంతిరెడ్డి రామిరెడ్డి, కొణతం వెంకటరెడ్డి, మెట్టు వేణు గోపాల్ రెడ్డి,మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మధుసూదన్ రెడ్డి , సయ్యద్ భాష లను శాలువతో ఘనంగాసన్మానించారు, ఈ సందర్భంగా వాజ్ పెయ్ తో వారి జ్ఞాపకాలను , అనుభవాలను తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ సంరచనా ప్రబారి శోభారెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు తాళ్లూరి రమేష్, గంధం శావయ్య , కడారి ఎల్లయ్య,బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎడవల్లి సైదిరెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, దేవిరెడ్డి నాగిరెడ్డి, దొంతిరెడ్డి రామనరసమ్మ ,మగ్బుల్ బీ, సయ్యద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

## ఎర్ర జెండాలతో మేడే ఉత్సవాలకు కదలాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

గ్రామాలతోపాటు పారిశ్రామిక వాడల నుంచి కార్మికులు మే 1న జరిగే మేడే ఉత్సవాలలో ఎర్ర జెండాలతో కదిలి ఊరేగింపులో పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. పట్టణంలోని రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికులందరు ఎంతో ఘనంగా నిర్వహించుకునే మేడే ఉత్సవాలకు కార్మిక పతాకాలను సిద్దం చేసి జెండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఎంతో మంది పోరాటాల ఫలితంగా కార్మికులకు కనీస హక్కులైన 8 గంటల పనివిధానం, ప్రమాదబీమా, ఇతర సౌకర్యాలు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమరంగంలో కార్మికులకు సమగ్రచట్టం అమల్లోకి రావాల్సి ఉందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మతతత్వ బిజెపి, కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు, సంక్షేమం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులు సంఘటితంగా ఉండి కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రైస్‌మిల్ డ్రైవర్ల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇంటి తిరపయ్య,కార్యదర్శిగా కొప్పెర లాలయ్యతోపాటు 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల మల్లయ్య,చింతకాయల పర్వతాలు,చింతకాయల సైదులు,మామిడి వీరబాబు,గడ్డం గోపాల్,అమరబోయిన జానకిరాములు,చెడపంగు కనకయ్య,కొత్తపల్లి వీరబాబు,కొండేటి శ్రీను,శీలం శ్రీహరి,జనగామ అంజి, సైదులు, మల్లేష్, శ్రీను, వీరస్వామి, మధు, నాగరాజు, తురక రమేష్, శివ, పిడమర్తి శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఘనంగా నిర్వహించాలి

మునగాల ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మేడే ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల. జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మునగాల మోటార్ వర్కర్ యూనియన్ ను ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థగా ఐ ఎన్ టి యు సి జిల్లా ఇన్చార్జి ప్రెసిడెంట్ కాసర్ల .శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ను ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు పచ్చిపాల .శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కాశీ నాగార్జున చారి ఉపాధ్యక్షులు షేక్ అలీమ్ ప్రధాన కార్యదర్శి గుంజా వెంకన్న కోశాధికారి మండల కృష్ణ కార్యవర్గ సభ్యులుగా ముక్కోల్లు. వెంకటేశ్వరరావు ,అక్బర్ మేస్త్రి ,కోటయ్యమేస్త్రి ,బ్రహ్మం మేస్త్రి , యూనియన్ సభ్యులు పాల్గొన్నారు .

## నిరుపేద మహిళకు బియ్యం పంపిణీ



నేరేడుచర్ల ఏప్రిల్ 29 ప్రభాత వార్త

నేరేడుచర్లవాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం డిస్టిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, పద్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిరుపేద మహిళకు బియ్యం, చలివేంద్రంలో మజ్జిగ , పులిహోర, తాగునీరు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాస్, జిల్లా సాంప్రదాయాల చైర్మన్ వీరవెల్లి శ్రీలత, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి, కోశాధికారి చెరుకు కవిత పోలిశెట్టి సంధ్య,ఈగ భాగ్యశ్రీ, చెరుకు రాము గరిణె వాసు కట్టమూరి మధు,గొల్ల సుధాకర్, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, వీరమల్ల శ్రీనివాస్, నోముల రామారావు, వజ్రం వెంకటేశ్వర్లు,కందిబండ హరిప్రసాద్, పారేపల్లి అశోక్, గజవెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి



హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థుల అన్ని ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఇచ్చిన రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా పట్టణంలోని బీసీ నాయకులను హుజూర్ నగర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు రాక వివిధ చదువులతో పాటు ఉన్నత విద్యకు వారు దూరం అవుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కోర్సులు పూర్తిచేసిన బీసీ విద్యార్థుల స్కాలర్షిప్లు రాక పోవడంతో అనేక ప్రైవేట్ ఇంజనీరింగ్, ఇంటర్, డిగ్రీ కళాశాలలో ఆయా యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ స్కాలర్షిప్లు మంజూరు చేసి బీసీ విద్యార్థుల చదువులకు సహకరించాలని కోరారు. లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొడ్డు గోవిందరావు, గూడెపు దీపా, నరసింహచారి, రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడం కోసమే జై బాపు జై భీమ్



నేరేడుచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త

ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడం కోసమే రాహుల్ గాంధీజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి పిలుపు నిచ్చారని మండల , పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్లు అన్నారు, మంగళవారంనేరేడుచర్ల, మున్సిపాలిటీ పరిధిలో 10,11,13వార్డుల లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మాజీ సర్పంచులు చింతమల్ల సైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు,జంగిలి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు షేక్ ఇస్తియాక్, ఎస్ కె కలీం, కొప్పుల శీను, కొదమ గండ్ల నాగరాజు, చింతలచెరువు సైదులు, కత్తి శ్రీనివాస్ రెడ్డి,వీరబాబు, ఉదయ్, సతీష్, నాగరాజు, పాపయ్య , హరిబాబు, జాను, వెంకటయ్య,

# హుజూర్ నగర్ వార్త

## ఆంజనేయునికి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్29,ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కోరిన కోర్కెలు తీర్చే ఆంజనేయ స్వామి కి మంగళవారం అర్చకులు విశేషార్చనలు జరిపారు. సింధూరంతో అలంకరించి, మాన్యుసూక్తం మంత్రంతో అభిషేకం,నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన చేశారు. స్వామివారికి ప్రీతికరమైన పులిహోర,దద్దోజనంప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం తో భక్తులను ఆశీర్వదించారు. స్వామి దర్శనానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు అలహరి నరసింహాచార్యులు,మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు విజయవంతం చేయాలి



హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మే 1న జరిగే మేడే వేడుకలు విజయవంతం చేయాలని టీఆర్ఎస్ కె.వి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ల ఆదేశాల మేరకు మంగళవారం టిఆర్ఎస్ కెవి అనుబంధ రైస్ మిల్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకుల గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికులందరూ యూనియన్ దిమ్మెల వద్ద మేడే రోజున కార్మిక యూనియన్ జండాలను సిద్ధం చేసి ఎగరవేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లో మే డే ఉత్సవాల నిర్వహించాలని, అలాగే నియోజకవర్గ కేంద్రం హుజూర్ నగర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సైదులు, సెక్రెటరీ ఎర్రయ్య, సలహాదారుడు వెంకన్న కోశాధికారి రెడ్డి, అంజి, రైస్ మిల్ డ్రైవర్స్ కార్మికులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావుకి సన్మానం

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :



బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా ఇటీవల ఎంపికైన యువ న్యాయవాది జక్కుల నాగేశ్వరరావు ను కార్యాలయం లో మంగళవారం ఆయన సన్నిహిత మిత్రులు, పట్టణంలోని వివిధ వర్గాల నాయకులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తు లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మిత్ర బృందం, నాయకులు ఎల్లావుల సైదయ్య, పేరూరి శ్రీకాంత్ , చంద్రకంటి వెంకటేశ్వరరావు, కొట్టు రాజేష్, కోడి నాగరాజు, వనమా ఆదిత్య, సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బండిమల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం: రాష్ట్ర కురుమ సంఘం

రాజపేట, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

ప్రకృతి కన్నెర్లతో జీవాలు పోగొట్టుకున్న మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. మంగళవారం రాజపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన రైతు బండి మల్లయ్య కు సంబంధించిన 40 జీవాలు పిడుగుపాటుకు మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన క్యామ మల్లేశం లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర కురుమ సంఘం తరవున 50,000 రూపాయలు అందించినట్లు, కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి పేద కుటుంబాల లోని పిల్లల ఉన్నత చదువుల కోసం సంఘం ఎప్పుడు సహకరిస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఇటీవల కాలంలో 12 మంది పేద కుటుంబంలోని పిల్లలకు 1,65,000 చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. మల్లయ్య కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతకుముందు బండి మల్లయ్య కు తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ,కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం లు జిల్లా అధ్యక్షులు గవ్వల నరసింహులు ఆధ్వర్యంలో రేణికుంట లో బండి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎల్లపుడు ఎక్కడ ఎవ్వరికీ ఆపద వచ్చిన అండగా ఉంటుందన్నారు. వృత్తి తో పాటు విద్యలో కూడా కురుమ కులస్తులు ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంఘం అధ్యక్షులు గవ్వల నరసింహులు, మండల సంఘం అధ్యక్షులు, వస్పరి సుధాకర్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జల్ల బిక్షపతి గౌడ్, తుర్కయంజాల్ రాష్ట్ర నాయకులు శివకుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాదోత్ విఠల్ నాయక్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఇంజ నరేష్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, బల్ల గణేష్, మండల నాయకులు మేడిశెట్టి సురేందర్, జూకంటి ప్రవీణ్, రావుల హరిబాబు, జాల పందరి బేగంపేట పాండు, గొర భిక్షులు, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, నమిలా కేదారి గౌడ్, రేగు సిద్దులు, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు యగ్గిడి శ్రీశైలం, పేరపు రాములు, చీర శ్రీశైలం, కొన్నె మల్లేష్, శ్రీశైలం, చల్లూరు నాయకులు వడ్డెర సంఘం జిల్లా నాయకులు బొంతు సుధాకర్ తదితరులున్నారు. మల్లయ్య కుటుంబ సభ్యులతో కాలసేపు గడిపి వారికి మానసికంగా ధైర్యాన్ని అందజేశారు.

## యాదగిరి గుట్ట



## అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా భరత్



రాజపేట, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

రాజపేట లోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ నగర్ యువజన సంఘం నూతన కమిటీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దలు ఎర్రగొకుల కృష్ణ, చింతల కోటయ్య ల ఆధ్వర్యంలో ఎన్నిక జరగగా వివరాలు తెలిపారు. నూతన అధ్యక్షులు గా మల్యాల భరత్ కుమార్, ఉపాధ్యక్షులుగా చింతల సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా కూతురు వినయ్, కార్యదర్శి దేవి ప్రశాంత్, కోశాధికారి గొల్లపల్లి రాజు ల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు కూతురు లింగం, చింతల దేవదాసు, మాజీ ఉపాధ్యక్షులు కొత్త కనకయ్య, కమిటి సభ్యులు ఎర్రగొకుల లక్ష్మయ్య, చింతల కిష్టయ్య, గొల్లపల్లి శ్రీను, ఎర్రగొకుల వినోద్, కొత్త సదానందం, ఎర్రగొకుల చంద్రమౌళి, చింతల సత్యనారాయణ, గిరాక నర్సయ్య, కొత్త జనార్దన్, కటికల యాదగిరి, కొత్త కృష్ణ, మధు, భరత్, ప్రసాద్, నాగరాజు, భాగయ్య, ప్రశాంత్, శేఖర్, గణేష్.యాకుబ్, బాలకృష్ణ, శ్రీకాంత్, భాస్కర్, వినీత్, ప్రవీణ్ లున్నారు. నూతన కమిటీని పలువురు అభినందించి సత్కరించారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



తుర్కపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మోడల్ ఇందిరమ్మ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి అనంతరం పల్లెపహాడ్ స్టేజి నుండి బాబులా నాయక్ తండ మీదుగా పర్రే బాయ్ తండా వరకు కోటి 50 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎం.జి. విశ్వవిద్యాలయంలో ll రోజులుగా సమ్మె

నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 29



సెల్ఫ్ ఫైనాన్స్ మరియు బడ్జెట్ ఆధ్యాప కులకు విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి తమ మద్దతును తెలియజేశారు అదేవిధంగా అధ్యాపకులందరికీ రెగ్యుల రైజ్ అయ్యేవరకు మీ వెన్నంటే ఉంటా మని తెలిపారు.అధ్యాపకుల అందరికి ఏ విధమైన తారతమ్యం లేకుండా ఒకే జిఒ వచ్చేవరకు మీ వెన్నంటే ఉంటామని మద్దతు తెలపడం జరిగింది. గత 11 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొన్న అధ్యాపకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ లోని ఫైనాన్స్ మరియు బడ్జెట్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ధర్నా లో పాల్గొనిరెగ్యులరైజ్ పై ఎడ్యుకేషన్ మినిస్టర్ మరియు చీఫ్ మినిస్టర్ అయిన రేవంత్ రెడ్డి గారు త్వరగా స్పందించి ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని, అధ్యాపకులకు న్యాయం చేయా లచేయాలని 12 యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి 1250 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే గత టీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్స్ డిగ్రీ లెక్చరర్స్ మరియు పాలిటెక్నిక్ లెక్చరర్స్ క్రమబద్ధీకరించి యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి 1250 మంది రెగ్యులరైజ్ చేయలేదు ఆ సమయంలో మా రెగ్యులరైజేషన్కు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్పందించి మేము అధికారంలోకి వస్తే మీకు రిజర్వ్ చేస్తామని పేర్కొనడం జరిగింది కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మల్ని అందరినీ వన్ టైం సెటిల్మెంట్ కింద రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నామని అన్నారు.ఈ నిరసనలో పూర్వ విద్యార్థులు గంధం.కిరణ్ తదుపరులు విద్యార్థులు పలుగునారు. డాక్టర్ శ్యాంసుందర్ రవీందర్ రెడ్డి శ్రీనివాసులు కిరణ్ కుమార్ మురళీమోహన్ రాంచందర్ మధుసూదన్ రెడ్డి బిక్షమయ్య ఆంజనేయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన



రాజాపేట, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం పై అవగాహన కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. రఘునాథపూర్ గ్రామ పంచాయతీ వద్ద వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం లోని ముఖ్యాంశాములను తెలియ చేసే ఫ్లెక్సీ, అందులోని అంశం ల పై అవగాహన కల్పించడంతో పాటు అనంతరం జరిగిన సమావేశం లో టాస్క్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య, మాజీ సర్పంచులు రాచకొండ స్వామి, సిద్దిరాములు, బింగి సుదర్శన్, కారోబార్, సెక్రటరీతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. జిల్లా టాస్కు నుండి, జిల్లా కౌన్సిలర్ రామచంద్ర రెడ్డి, బల్ల దామో దర్, సుదర్శన్, అంజయ్య, సందిల దామోదర్ పాల్గొని మాటాడారు. నెమిల గ్రామపంచాయతీ వద్ద,వయోవృద్ధుల ఫ్లెక్సీ ఆవిష్కరణ, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు, ధర్మ గోవ ర్ధన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, దామోదర్, సుదర్శను, కారోబార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం టాస్క్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరు ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



వాలీబాల్ క్రీడలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యా యులు తుప్పురి జ్యోతిరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామం లో జడ్పీ హైస్కూల్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.యాదాద్రి భువనగిరి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో, శారజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి సెలవుల సందర్భంగా ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని,ఈ శిక్షణ శిబిరం మే 2వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు జరుగుతాయని, ఈ శిబిరంలో 16 సంవత్సరాల లోపు బాలబాలికలు పాల్గొనాలని,శిబిర ప్రారంభోత్స వం మే 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు పాఠశాల ఆవరణం లో. శిక్షణను పొందిన విద్యార్థులకు శిబిరం ముగిసిన అనంతరం ధృవపత్రాలు (సర్టిఫికెట్లు) అందజేయబడునున్నాయి. ఈ శిక్షణ శిబిరం విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాన్ని కల్పిస్తుందని, వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటేలా కృషి చేస్తుందని, తెలిపారు.

## బాల్యవివాహాలతో అనేక అనర్థాలు.



. రాజపేట, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

రాజపేట సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో బాల్యవివాహాల వ్యతిరేకత గురించి సమావేశం మంగళవారం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో సెక్టార్ సూపర్వైజర్ రమణకుమారి మాట్లాడుతూ మగ పిల్లలకి 21 సంవత్సరము ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలన్నారు. 18 సంవత్సరాలలోపు వివాహం చట్టారిత్యా నేరమని ఇలా జరిగినట్లయితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు శారీరకంగా ఎదుగుదల ఉండదని 18 సంవత్సరాలునిండిన తరువాతనే వివాహం జరిపించాలని తల్లులకు కిశోర బాలికలకు తండ్రులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి ,భారతి, చంద్రకళ, శోభారాణిలున్నారు. కుర్రారం అంగన్వాడీ సెంటర్ లో మంగళవా రం బాల్య వివాహాల పై కల్పించారు. తల్లులకు, కిషోర బాలికలకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ బూర్గు స్వప్న, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో

ఆలేరు ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



టంగుటూరు గ్రామం లో వ్యాపన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ ఆంజిరెడ్డి పరిశీలించారు.. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సజావుగా చూడాలని,123 మంది రైతుల గాను 59 రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యా అని తెలిపారు.

# ఆర్జిత సెలవులు ఇస్తే వేసవిలో కూడా పని చేస్తాం

*మద్దిరాల / ఏప్రిల్ 29:ప్రభాతవార్త*

:సూర్యాపేట జిల్లా కలెక్టర్ విద్యా వ్యవస్థ మీద దృష్టి సారించడాన్ని స్వాగతిస్తున్నామని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేపాక లింగయ్య తెలిపారు.ఈ రోజు ముకుందాపురం గ్రామంలో స్వచ్ఛందంగా బడిబాట నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయుల సమావేశంను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి వరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు నామ మాత్రపు పర్యవేక్షణ తో సరిపెట్టుకున్నారు. కలెక్టర్ గారి చొరవతో జూన్ నుండి పర్యవేక్షణ మెరుగుపడనుందని భావిస్తున్నామన్నారు.ఉపాధ్యాయులకు సెలవులు ఎక్కువ అంటూ ప్రభుత్వం ఉపాధ్యాయులను బదనాం చేస్తుంది అన్నారు. మిగతా నాన్ వేకెషన్ ఉద్యోగుల వలె ఉపాధ్యాయులకు కూడా ఆర్జిత సెలవులు ఇస్తే వేసవి మొత్తం వారి వలె పనిచేస్తాం అని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు అంటూ కొందరు అధికారులు మండు వేసవిలో బడిబాట నడపాలని ఉపాధ్యాయులను బలవంతం చేయడం సరికాదు అన్నారు బడి బాట కార్యక్రమం జూన్ 1 నుండి నిర్వహించాలి అన్నారు.రక రకాల పాఠశాలలు ప్రభుత్వమే మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు లేరు అని ఉపాధ్యాయులను బదనాం చేయడం సరికాదు అన్నారు.ప్రభుత్వ పాఠశాలలోనే పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు అన్నారు.విధుల పట్ల అలసత్వం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. ఒకరిద్దరిని చూపి ఉపాధ్యాయులు అందరిని బదనాం చేయవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బుస్సా వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిలర్ కొరివి మధు, సభ్యులు అలీముద్దీన్, రోచిష్ణుకుమార్, నాగేష్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, విజయ్, షరీఫ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# తాగునీటి సమస్య నివారణ చర్యలు చేపట్టాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*


జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో త్రాగునీటికి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో రోజురోజుకు తాగునీటి ఎద్దడి తీవ్రం అవుతుందన్నారు. ప్రధానంగా దళిత, గిరిజన వాడల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐకెపి కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు అవుతున్న కాంటాలు వేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలానికి ఒక మిల్లు కేటాయించడం వల్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఐకెపి కేంద్రాలకు లారీలు రాకపోవడంతో కాంటాలు వేసిన ధాన్యం



ఐకెపి కేంద్రాల్లోని ఉండటంతో రైతులుఇబ్బందులకుగురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, వీరబోయిన రవి, జె. నరసింహారావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి

*తుంగతుర్తి. ఏప్రిల్ 29. ప్రభాతవార్తనకు*



ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇల్లు రాలేదని తన వద్ద కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకున్నారని తాను నిరుపేదనని తనకు ఇల్లు రానందుకు ఆత్మహత్య శరణ్యమని గ్రామంలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఒక వ్యక్తి హల్చల్ చేసిన సంఘటన తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో జరిగింది ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తన పేరు రాలేదని విషయాన్ని తెలుసుకుని మనస్థాపం చెందిగ్రామంలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. విషయాన్ని తెలుసుకున్న తుంగతుర్తి పోలీసులు సకాలంలో చేరుకుని కనకయ్యకునచ్చజెప్పి వాటర్ ట్యాంక్ పై నుండి కిందికి దింపారు ఈ విషయమే బాధితుడు కనకయ్య మాట్లాడుతూ తనకు ఇల్లు కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకునికి 20వేల రూపాయలు ఇచ్చానని తెలిపారు 50 వేల రూపాయలు ఇవ్వమని సదర్ నాయకుడు తనను కోరాడని ముందుగా 20 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఇవ్వడం జరిగింది అని తెలిపారు నిరుపేదనైన నాకు డబ్బులు తీసుకొని కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు తన తల్లిదండ్రులు కూడా గుడిసెలోనే చనిపోయారని తన కూడా అదే గతి పడుతుందని మనస్థాపనతో ఆత్మహత్య యత్నానికి పడ్డానని కనకయ్య తెలిపారు ఈ విషయం తుంగతుర్తి నియోజకవర్గంలో సంచలనం కాగా పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జరుగుతున్న అవకతవకలపై చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా అర్హులకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పలువురు నిరుపేదలు కోరుతున్నారు.

# ఉద్యమ ఆకాంక్షల సాధనకు పోరు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



తెలంగాణ జన సమితి తెలంగాణ ఉద్యమకాంక్షల సాధన కొరకు రాజకీయాల మార్పు కొరకు నిరంతరం పోరాడుతుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు .తెలంగాణ జన సమితి ఏడవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్ల రమాశంకర్ అధ్యక్షతన ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ధర్మార్జున్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏండ్ల కాలంలో ఉద్యమకాంక్షల సాధనలో నిరక్ష్య ్యం వహించిందని ఆ ఉద్యమ లక్ష ్యసాధన కొరకే తెలంగాణ జన సమితి ఏర్పడిందని అన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు నుండి నిరంతరం ప్రజల వెంట ఉంటూ ఎన్నో ప్రజా ఉద్యమాలు నిర్వహించింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మిత్రపక్షం గాకొనసాగుతున్నప్పటికీ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం అవసరమైతే ఆందోళన నిర్వహించడం లో వెనక్కి తగ్గేది లేదని ఉద్యమ పంథా ఏనాడు వీడిది లేదు అని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులు ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల అధ్యయనము వాటి పరిష్కారం కొరకు పోరాటం చేస్తూనే ఎన్నికల అవినీతి రాజకీయాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోరాటం కొనసాగించాల్సిందేననిరెండు సమాంతరంగా కొనసాగించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కృష్ణ రెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్. ఆత్మకూరు మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక్, సూర్యాపేట మండల బాధ్యులు మట్టి నగేష్ పెన్ బాడ్ మండల నాయకులు పానుకోటి సూర్యనారాయణ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవత సతీష్ మైనార్టీ నాయకులు పట్టణ పార్టీ నాయకులు పిట్టల మురళి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

*తిరుమలగిరి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త.*



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి: ఎల్లముల యాదగిరి. తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో మంగళవారం రోజున జరిగిన మండల కమిటీ సమావేశంలో మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాలను వాడ వాడల ఉత్సాహభరితంగా విజయవంతం చేయాలని, కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన అన్నారు. పని గంటలు తగ్గించాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని నాడు జరిపిన పెట్టుబడిదారి వ్యతిరేక వర్గ పోరాటంలో అసలు బాసిన అమరవీరుల రక్తంలో పుట్టిన జెండానే ఎర్రటి జెండాని , దాని ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకున్నామని, అందుకే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన కార్మిక దినోత్సవం గా జరుపుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, గ్రామ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఎల్లముల కొమురెల్లి , సుంచు సత్తయ్య కనుక అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వినతి పత్రం అందజేత

*మోతె..ఏప్రిల్ 29 ప్రభాతవార్త...*

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రానికి భూభారతి అవగాహన సదస్సు కు హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నారు. అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయవద్దన్నారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. అధికార పార్టీ వారికి ఇండ్లను మంజూరు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల మోతే మండలంలో అర్హత లేని వారికి ఇండ్లను మంజూరు చేశారని ప్రభుత్వం తక్షణమే రీ సర్వే చేసి అర్హత లేని వారిని తొలగించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, దోస పాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, వెలుగు మధు, ఎడమ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# జైలు శిక్ష, జరిమానా

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఆరుగురు పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కొక్కరికి ఒక రోజు జైలు శిక్ష రూ.2000/ జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన ముగ్గురికి రూ.4,000/ జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాగ్ధానాలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేదయంలో ఘోరంగా విఫలం చెందిందని పలువురు బిఆర్ఎస్ నాయకులు రాచకొండ గిరి, చిలువేరు భిక్షం, కొప్పు రామకృష్ణ, సంద శ్రీకాంత్, కిరణ్, చింతకింది ఉషారాణిలు ఆరోపించారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని పేద ప్రజలకు ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించారన్నారు. ఇందిరమ్మ పథకం పేరా పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు. మహాలక్ష్మీ పథకం రాష్ట్రంలోని మహిళలకు ప్రతి నెలకు రూ.2500లు ఇస్తామని చెప్పి నేటికీ మోసం చేస్తుందన్నారు. గత



ప్రభుత్వ హాయాంలోనే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్దే తప్పా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని విస్మరించారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడాలన్నారు.




## చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం

చౌటుప్పల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు అన్నారు. స్థానిక 17వ వార్డులోని రత్నానగర్‌లో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం



పాటుడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షాదీకాణా చైర్మన్ ఎండి.కరీం, ఎఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, చింతల సాయిలు, పస్తం గంగరాములు, ఎండి.ఎజాస్, చిలువేరు మంగయ్య, వీరమల్ల సత్తయ్య, తూర్పాటి నర్సింహా, మాదని గోపాల్, మాదని ఎల్లప్ప, వడ్డేగోని నరసింహా, గంట్ల బుచ్చిరెడ్డి, పస్తం నరసింహా, నవీన్‌రెడ్డి తదితరులున్నారు.

## దండుమల్కాపురంలో తప్పిన పెను ప్రమాదం

చౌటుప్పల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. నల్లగొండ నుంచి హైద్రాబాద్‌కు వెల్తున్న ఆర్టీసి బస్సు దండుమల్కాపురంలోని జాతీయ రహదారి నుంచి మేహర్‌నగర్‌కు వెళ్లే దారి సమీపంలోకి రాగానే ఒక్క సారిగా బస్సు ముందలి కుడిచేతి వైపు ఉన్న టైర్ పగిలిపోయింది. దీంతో అదుపుతప్పి బస్సు డివైడర్‌ను ఢీకుని విజయవాడ వైపు వెల్లే మార్గం వైపు దూసుకెళ్లింది. ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు దాటిన ఆర్టిసి బస్సు డివైడర్‌ను దాటి హైద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే రోడ్డు మధ్యలో నిల్చిపోయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అటుగా వెళ్లి బస్సును పక్కకు తప్పించి రాకపోకలను సుగమం చేశారు.

# విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,( సూర్యాపేట)





విద్యా ద్వారానే సమాజం మార్పు చెంది పేదరికం తొలిగిపోయి దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సూర్యాపేట డివిజన్ నియోజకవర్గం పరిధిలోని సూర్యాపేట, ఆత్మకూరు (ఎస్ ), పెన్ పహాడ్, చివ్వేంల, మోతే మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో, ఉపాధ్యాయులతో ఫౌండేషన్ లీటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన చదువు భోదిస్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థులకి తెలుగు రాయటం, చదవటం నేర్పించెందుకు ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు.మొదటగా సులభమైన పదాలు నేర్పి తదుపరి కఠినమైన పదాలు నేర్పాలని అర్ధం కానీ విద్యార్థులకి వీడియోల ద్వారా తెలుగు, హిందీ భాషలు నేర్పించాలని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలకి మంచి చదువు చెప్పించాలని ఆలోచిస్తున్నారని వారికి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించేలా బడిబాట కార్యక్రమం లో తెలియపర్చి విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు.ఉపాధ్యాయులు భాద్యతగా ఉంటూ గత సంవత్సరం లో జరిగిన వైఫల్యాలు సరిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాధమిక పాఠశాలలోనే తెలుగు భాష రాయటం, చదవటం అలాగే ఇంగ్లీష్, మ్యాథ్స్ లో కనీస సామర్థ్యాలు, అలాగే జడ్పి ఉన్నత పాఠశాలలో ఎల్ టి ఐ మొదటి 60 రోజులలో నేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ప్రాధమిక స్థాయి లోనే ప్రతి విద్యార్థి కి మాతృభాష పై పట్టు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థి తెలుగులో 4 పేజీలు చదివించాలి, 2 పేజీలు రాపించాలి తదుపరి డికటేషన్ ద్వారా తెలుగుసబ్జెక్ట్ పై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.విద్యార్థులకి నేర్పించే పద్ధతులు మారినాయి కానీ ఫలితాలు రావటం లేదని ఇక నుండి మండల స్థాయి లో, జిల్లా స్థాయి లో ఎఫ్ ఎల్ ఎన్ పై సమీక్షలు నిర్వహిస్తామని ప్రతి పరీక్షకి విద్యార్థుల చదువులో పురోగతి ఉండాలని తెలిపారు.ఇక నుండి ప్రతి సంవత్సరం మంచి గా చదివిన విద్యార్థులకి, మంచి ప్రదర్శన చూపెట్టిన ఉపాధ్యాయులకి మండల స్థాయి లో ఒక బహుమతి, జిల్లా స్థాయి లో 3 బహుమతులు అందజేస్తామని తెలిపారు.ప్రతి వారం వీక్లీ సెల్ఫ్ అసెస్ మెంట్ లో వెనకబడిన విద్యార్థులు ఎలా మెరుగుపర్చాలో అలోచించి మంచి సంకల్పంతో పని చేసి ఆలోచనలను ఆచరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఎఫ్ ఎల్ ఎన్ పై 60 రోజుల కార్యాచరణ లో భాగంగా బృందాలు ఏర్పాటు చేసి పేపర్లు తయారు చేసి ఆగస్టు 15 లోపు అందరికి కనీస సామర్థ్యాలు నేర్పించి జిల్లాలో తెలుగు రాయటం, చదవటం రాని వారు ఉండవద్దు అని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి డిజిటల్ క్లాస్ లు నిర్వహించి అర్ధం అయ్యేలా భోదించాలని తెలిపారు.మంచి ప్రదర్శన చూపెట్టిన విద్యార్థులకి పెన్నులు, పుస్తకాలు ఇచ్చి అభినందించాలని అన్నారు.విద్యార్థుల పట్ల టీచర్లు స్నేహ పూర్వకంగా ఉంటూ కనీస సామర్థ్యాలు నేర్పాలని ఎం ఈ ఓ లు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు విద్యార్థులవారీగా, పాఠశాల వారీగా పరిశీలించాలని తెలిపారు.ఇప్పటి నుండి ఉపాధ్యాయులు విధుల పట్ల నిరక్ష ్యంల్లి వహించకుండా అందరు ప్రతి విద్యార్థివి అసెస్ మెంట్ రిపోర్ట్, వార్షిక పరీక్షల రిపోర్ట్, విద్యార్థుల పని తీరు, తెలుగు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ అలాగే వార్షిక పరీక్షలు పై రిమార్కులు,విద్యా సంవత్సరం లో విద్యార్థులు ఉపాధ్యాయులు చేపట్టిన మంచి కార్యాచరణ, వెనకబడిన విద్యార్థుల జాబితా రూపొందించి వారిని ఎలా మెరుగుపర్చాలనే ప్రణాళికలు సిద్ధం చేసి హెడ్ మాస్టర్ కి అప్పగిస్తే హెడ్ మాస్టర్ పాఠశాల మొత్తం నివేదిక మండల విద్యాధికారికి సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకి మంచి ప్రవర్తన కలిగి ఉండేలా, ప్రతి ఒక్కరి పట్ల క్రమశిక్షణ కలిగి ఉండేలా చూడాలని అన్నారు. కలెక్టర్ లు, డాక్టర్లు, రాజకీయాలలో ఉన్నత స్థానానికి చేరాలి అంటే విద్యనే ప్రథమ ఆయుధం కాబట్టి ఉపాధ్యాయ వృత్తి సమాజం లో గౌరవ ప్రదమైనదని అలాగే విద్యార్థులు వారి భవిష్యత్ కోసం కష్టపడే ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలి అని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఈఓ ఆశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ జనార్దన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఇంక్లూజివ్ కో ఆర్డినేటర్ రాంబాబు, జనరల్ ఈక్వలిటీ కో ఆర్డినేటర్ పూలమ్మ, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలి : సిఐటియు

చౌటుప్పల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



గ్రామ గ్రామాన మేడే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్‌లు అన్నారు. సిఐటియు జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలను చేసి సాధించుకున్నామని, ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న హక్కులను హరించివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. ఐక్య ఉద్యమాలకు సిద్దం కావాలన్నారు. ఈ సమావేశంలో బత్తుల దాసు, మాంద్ర శ్రీను, బుడేటి పాపయ్య, నర్సింహా, వెంకటేశం, రమేష్, సుగుణమ్మ, ప్రమీల, భాగ్యమ్మ, జయమ్మ, సంతోష్, శ్రావణ్ తదితరులున్నారు.

## రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో ఆశా వర్కర్లకు వంటపాత్రలు పంపిణీ

చౌటుప్పల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

సేవే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సొసైటీ పనిచేస్తుందని మండల తహశీల్దార్ హరిక్రిష్ణ అన్నారు. చౌటుప్పల్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ ఢిల్లీ శంకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశా వర్కర్లకు డిష్‌బాక్స్‌లు(వంట సామాగ్రి)ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం కోసం రెడ్‌క్రాస్ నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా॥కాంటం రాజు, రెడ్‌క్రాస్ జిల్లా సభ్యులు మంచికంటి రమేష్, వైస్ చైర్మన్ దాసోజు భిక్షమాచారి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాదవరెడ్డి, కోశాధికారి తోర్పునూరి మల్లేశం, సుక్క సుదర్శన్, తిరందాసు మహేష్, తిరందాసు వెంకన్న, కైరంకొండ వెంకటనర్సయ్య, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, సుభాష్, ఆశా కార్యకర్తలు పద్మశ్రీ, కవిత, విద్యాలక్ష్మి, మాధవి, శ్యామల, అరుణ, లావణ్య, మంగ శ్రీలత, మౌనిక తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

మోత్కూర్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మోత్కూర్ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న ధాన్యం కొనుగోలు సెంటర్ ను మంగళవారం మోత్కూర్ ఇంచార్జ్ తాసిల్దార్ ఉపేందర్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు సహకరించవలసిందిగా పిఏసిఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్వరగా బార్దాని ఇచ్చి కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## బార్ ఏర్పాటుకు 226 దరఖాస్తులు రాష్ట్ర చరిత్రలో రికార్డు

మిర్యాలగూడ, ఏప్రిల్ 29, ప్రభాత వార్త

రాష్ట్ర చరిత్రలో ఒక బార్ ఏర్పాటుకు 226 దరఖాస్తులు రావడం రికార్డుగా నిలిచింది. మున్సిపాలిటీ పరిధిలో నోటిపై చేయబడిన ఒక బార్ షా ప్ కు ఈ నెల 4 నుంచి 26వరకు ఎక్సయిస్ శాఖ దరఖాస్తులు ఆహ్వానించగా భారీ స్థాయిలో 226 దరఖాస్తులు అందాయి. దరఖాస్తు గడువు ముగియడంతో మంగళవారం ఎక్సయిస్ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ్ డ్రా తీశారు. మిర్యాలగూడ కి చెందిన సిద్దాపురం కొండమ్మ రాజు అను వ్యక్తి డ్రా లో బార్ దక్కించు కున్నట్లు మిర్యాలగూడ ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ ఎల్. మహేశ్వర రెడ్డి తెలిపారు. ఒక బార్ ఏర్పాటుకి ఇన్ని దరఖాస్తులు రావడం ఇదే మొదటిసారిగా అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తుల రూపంలో సుమారు రూ. 2కోట్ల 26లక్షలు సమకూరాయి.

## బోగారం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలంలోని భోగారంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎ.ఈ .ఓ కీర్తనను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమయానికి మిల్లుల యాజమాన్యాలు ధాన్యాన్ని సేకరిస్తున్నారా లేదా, అలాగే కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాల ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. ధాన్యాన్ని తూకం వేసే కాంటాలను తనిఖీ చేసి నేచర్ ను చెక్ చేయడానికి ధాన్యం బస్తాల కుప్పలో మధ్యలో ఉన్న బస్తాల నుండి ధాన్యాన్ని తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న రైతులకు మజ్జిగను పంపిణీ చేశారు. వారి వెంట బుక్ కీపర్ సాయిబాబా లతోపాటు గ్రామ రైతులు ఉన్నారు

## మే 2న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

తిరుమలగిరి ఏప్రిల్ 29 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం తాటిపాల గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపనకు మే రెండవ తేదీన రాష్ట్ర పౌర సరఫరాలశాఖ, భారీ నీటిపారుదల శాఖ మంత్రి రానున్నారు. తాటిపాముల గ్రామంలో బిక్కేరువాగుపై 16 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, ఏడు కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం, 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, తోపాటు 60 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేసున్నారు. అనంతరం గ్రామంలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారు.

## స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా షేక్ జాఫర్

మేళ్లచెరువు ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలంలోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ జాఫర్ స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా మంగళవారం ఎంపికైన సందర్భంగా మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, అనిల్‌కుమార్, నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఎస్‌సిఈఆర్‌టి వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంటర్వ్యూలలో కందిబండకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు జాఫర్ రాష్ట్ర ఎస్‌ఆర్‌పిగా ఎంపిక కావడం మేళ్లచెరువు మండల విద్యాశాఖకు గర్వకారణమని ఎంఈవో తెలిపారు.జాఫర్ అభినందన కార్య క్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

మోత్కూర్ 29 ప్రభాతవార్త



.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ చైర్మన్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలో మాజీ సమాచార ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లును ప్రభుత్వం ఈ అథారిటీలో సభ్యుడిగా నియమించింది. డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన వాసి మంగళవారం ఆయన ముఖ్యమంత్రి నివాసానికి అక్కడ సీఎం రేవంత్రెడ్డిని శాలువా పుష్ప గుచ్ఛంతో సేకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించారని, వారి నమ్మకానికి తగినట్లు పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యుడిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అథారిటీ సభ్యులందరం కలిసి పనిచేస్తామని వర్రె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు

## జై బాబు జై భీమ్ జై సవిధాన్ అభినయ్ కార్యక్రమం పాదయాత్ర

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సవిధాన్ అభినయ్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు మండలంలోని పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మాజీవార్డ్ మెంబర్ పెద్దగాని వెంకన్న, పాల సంఘం చైర్మన్ వస్తువుల అంజయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తువుల ఎల్లయ్య, పల్లెర్ల గ్రామం సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్, ఏలూరి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేడి చంద్రయ్య, గర్వకోట మచ్చగిరి మాజీ వార్డ్ మెంబర్ మంటి పెళ్లి మచ్చ గిరి, వస్పరి కిరణ్, మద్దికుంట వీరబాబు, కన్నెబోయిన మల్లయ్య, ఏనుగు సత్తిరెడ్డి, రాపోలు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ ని కలిసిన గౌడ సంఘం నాయకులు

తిరుమలగిరి ఏప్రిల్ 29 ప్రభాత వార్త



సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహా ని మర్యాదపూర్వకంగా కలిసిన తుంగతుర్తి నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు తిరుమలగిరి దూపటి రవీందర్ గౌడ్ గిలకత్తుల రాము గౌడ్ జలగం రామచంద్రన్ గౌడ్ అనంతుల శ్రీనివాస్ గౌడ్ కంభంపాటి జానయ్య గౌడ్లతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ రాములు గౌడ్ తదితరులు కలిసి ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

## గాలికుంటు వ్యాధి రాకుండా పశువులకు టీకాలు వేయించాలి

తుంగతుర్తి. ఏప్రిల్ 29. ప్రభాత వార్త



విధిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని తద్వారా పశువులకు వ్యాధి సోకకుండా ఉంటుందని తుంగతుర్తి పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడారు .గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైనదని పశువులకు ఒకదాని నుండి ఒకదానికి సంక్రమిస్తుందని అన్నారు .గాలికుంటు వ్యాధి సోకకముందే టీకాలు వేయించి నివారణ చేపట్టాలని గాలికుంటు వ్యాధి సోకిన పశువులను ఇతర పశువుల నుండి దూరంగా ఉంచాలని లేనట్లయితే అన్ని పశువులకు వ్యాధి సోకి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ప్రభుత్వం పశువైద్య శాఖ ద్వారా ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకుని గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి తమ పశువులను వ్యాధి బారిన పడకుండా రక్షించుకోవాలని సూచించారు . తుంగతుర్తి లో బుధవారం రోజున సైతం పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో 328 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పశువైద్యాధి కారి డాక్టర్ ఏ నరేష్ ఎల్ ఎస్ ఏ రాజశేఖర్ వి ఏ రవి నాగరాజు బుచ్చిబాబు గోపాల మిత్రులు శ్రీనివాస్ రెడ్డి లింగయ్య శ్రీను పశుమిత్ర గణేష్ లు గ్రామ రైతాంగం పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

తిరుమలగిరి ఏప్రిల్ 29 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో ఐకెపి మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి మండల తాసిల్దార్ హరిప్రసాద్ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాడు సందర్శించారు. లారీల కొరత లేకుండా కాంట్రాక్టర్ తో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మ్యాచ్ అప్ వచ్చిన ఒడ్లను వెంటవెంటనే కాంతలు వేసి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు ఆయన వెంట ఏవో నాగేశ్వరరావు ఆర్ఐ సుజిత్ రెడ్డి ఐకెపి వి ఏ ఓ మల్లేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## గ్రామంలోనే భూ సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మోతె .. ఏప్రిల్ 29 ప్రభాతవార్త..




.రైతులు భూ సమస్య ల పరిష్కారం కొరకు ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదని అధికారులే మీ గ్రామానికి వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో స్వస్తిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు ఆందోళనలో ఉన్నారని, తెలంగాణ ప్రభుత్వం ఆలోచించి ధరణి పై కమిటీ వేసి 18 రాష్ట్రాలలో చట్టాలను పరిశీలించారు. నిపుణులు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, మేధావులు, సలహాలు సూచనలు తీసుకొని, ముసాయిద పబ్లిక్ డొమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించి అద్భుతమైన భూ భారతి చట్టాన్ని రూపొందించారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించి 4 మండల లో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం తర్వాత జూన్ 2 నుండి ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు.గతంలో గ్రామ స్థాయి లో వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండి భూ సమస్యలను పరిష్కరించేవారు అని ధరణి అమలు తో వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగారని భూ భారతి చట్టంతో ఆ సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి, పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామపాలనాధికారులు రాబోతున్నారని, సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయగానే సర్వే మ్యాప్ ని పాస్ పుస్తకంలో ప్రింట్ ఇస్తారని అన్నారు. భూముల విలువలు పెరగటం తో భూ సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాటిని పరిష్కరించేలా జూనియర్ అసిస్టెంట్ నుండి కలెక్టర్ వరకు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్,తహసీల్దార్ బి. శ్రీకాంత్, యంపిడిఒ ఆంజనేయులు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు దుశర్ల సత్యనారాయణ, డీటీ లావణ్య, సీనియర్ అసిస్టెంట్ సుజిత్, ఏవో అరుణ, ఏ ఈ ఓ లు ఆధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాధునికి వైభవంగా లక్ష మల్లెలతో పుష్ప అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు ఏప్రిల్ 29 ప్రభాతవార్త





స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవారం 24వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా లక్ష మల్లెలతో పుష్ప అర్చనలు, అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అంగరంగ వైభవంగా జ . సాయిబాబా ఆలయప్రాంగణంలో వెంచేసియున్న అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శాంతి కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. సాయిబాబా ఆలయ ప్రాంగణ ంలో వేంచేసియున్న వీరభద్రస్వామి, దుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండు వగా జరిగాయి. స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాచాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, అన్న ప్రసా దవితరణ, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొరణ్‌శర్మ, రాఘవాశర్మ, మహేష్‌శర్మ,సుదర్శనం ప్రసాద చార్యులు,వె హానక్ష ఎ , భారీ సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

### ఒంటరి, వితంతువు మహిళకు పూర్తి అన్యాయం

### లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని

### ఎమ్మెల్యేకు మండల ప్రజల విజ్ఞప్తి

మునుగోడు ఏప్రిల్ 29 ప్రభాతవార్త..



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రభుత్వ ఉత్తర్వుల నెంబర్ 07 కు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరుపేదలకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ను ఎంపిక చేశారని మండల వ్యాప్తంగా వాట్సప్ గ్రూపులో చెక్కర్లు కొడుతున్నాయి.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అద్దె ఇంటిలో నివాసం ఉన్నవారికి, ఇండ్లు లేని నిరుపేదలకు, ఒంటరి మహిళలకు, వితంతువు మహిళలకు మొదటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేయాలన్న ప్రభుత్వ ముఖ్య ఉద్దేశానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తూట్లు పొడిచారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.క్షేత్ర స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని అర్హులనే ఎంపిక చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సూచించినప్పటికీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాత్రం రాజకీయ రంగు పులిమి కొంతమంది తమ దగ్గర వ్యక్తులకు ఇందిరమ్మ ఇల్లు జాబితా ఎంపిక చేయడం పట్ల తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి.ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజనీర్లతో కూడిన బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం ఆదేశాలను తుంగలో తొక్కి జాబితాలోని లబ్ధిదారుల వివరాలను తూతూ మంత్రంగా అధికారులు తెలుసుకుంటున్నారని నిజమైన లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.ఇందులో భాగంగానే మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన అ నంత లింగయ్య ఇంది రమ్మ ఇండ్ల ఎంపిక జాబితాలో అన్యాయం జరిగిందని నిరుపేద గీతా కార్మికుడిగా జీవనం కొనసాగిస్తున్నానని , ఎలాంటి వ్యవసాయ భూమి లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మంగళవారం స్థానిక ఎంపీడీవో టి. శాంత కుమారికి ఫిర్యాదు చేశారు.గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబిత పై అధికారులు విచారణ కు వచ్చారని అందులో నిజమైన నిరుపేదలకు ఇండ్ల ఎంపిక చేయలేదని,ఒక మాజీ ప్రజా ప్రతినిధి భర్త రాజకీయం చేసి అర్హులకు కాకుండా అనర్హులకు స్థిరాస్తులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎంపిక చేశారని ఫిర్యాదులో తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో నాకున్న రెండు అర్రల ఇంటి నుంచి మిషన్ భగీరథ పైప్లైన్ కోసం 9 ఫీట్ల వరకు మార్కింగ్ చేశారని భవిష్యత్తులో రోడ్డు వెడల్ లో భాగంగా పూర్తిగా మా ఇల్లు రోడ్డులోకే పోతుందని లింగయ్య మనోవేదన చెందుతున్నాడు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి నిజమైన నిరుపేదలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా మండల అధికారులను ఆదేశించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బెల్లి లలిత ఆశ సాధనకు కృషి చేయాలి

మోత్కూర్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

బడుగు,బలహీన,వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ గాన కోకిల, బీసీల ముద్దుబిడ్డ బెల్లి లలిత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరులో బెల్లి లలిత 51వ, జయంతి సందర్భంగా బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1996 సం..లో దగా పడ్డ తెలంగాణ పేరుతో భువనగిరి కేంద్రంలో సభను ఏర్పాటు చేసి రాష్ట్రం కోసం నిరంతరం శ్రమించి రనిఆమె సేవలను కొనియాడారు. . ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెళ్ళ నర్సింహ్మ, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, యాదవ్ పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి,,ఎస్సీ ఎస్టీ బీసీ జిల్లా నాయకులు చింత గణేష్,, స్థానిక నాయకులు అన్నం దాసు మణికంఠ, కన్నెబోయిన లింగం, మహమ్మద్ ఇమ్రాన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి పథకం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



పేద రోగులకు మెరుగైన నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు దోహదపడుతున్న ముఖ్యమంత్రిసహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతులమీదుగా25వ వార్డుకు చెందిన ఖలీమ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మిర్యాలగూడ 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి.డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జానకీరామ్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో పేదలకు అండగా ఉంటూ ప్రభుత్వ పథకాలను అందించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో, క్రియాశీలకంగావ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, రేపాల మధు, బి.ఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో...మిర్యాలగూడ మండలం కల్వపల్లి గ్రామంలో బాధితులు నెరేళ్ల వెంకటయ్య, నిమ్మల సైదమ్మకు సుమారు 80వేలరూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుగ్రామశాఖ అధ్యక్షులు జంగిలి లింగయ్యయాదవ్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దామ సైదులుయాదవ్, ఉగిడి అంజయ్యయాదవ్, జంగిలి లింగయ్య, దీరావత్ లింగానాయక్, జమ్మిగుంపు రామయ్య, కృష్ణ, శివ, నరేష్, బడేటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

